మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం । 30 । మార్చి । 2023 । పేజీలు : 13



# నేడు శ్రీరామనవమి




- ప్రతి భక్తుడు వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు.
- వేడుకలు వీక్షణకు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి లు ఏర్పాటు.
- సెక్టార్లలో భక్తులకు. మంచినీరు,మజ్జిగ, బిస్కెట్స్ ఉచిత పంపిణీ.
- సేవలు పర్యవేక్షణకు ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులు కేటాయింపు.
- వైద్య సేవలు నిర్వహణకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు. అత్యవసర కేంద్రాల్లో మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు,
-అంబులెన్స్ లు, సిపిఆర్ సేవలు.
- భక్తులకు సమాచారం అందించుటకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు.
-ప్రతి సమాచార కేంద్రంలో స్వామి వారి సేవలు, బస్సులు, రైళ్లు, అత్యవర వైద్య కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు వివరాలు.
- మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు.
నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు.
ఏదేని అత్యవసర సేవలకు భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో 08743-232444 కంట్రోల్ రూము ఏర్పాటు.

**భద్రాచలం, మార్చి 29(మనం న్యూస్) :**

## శ్రీరామ నవమి దృష్ట్యా భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

- వాహన దారులకు సూచన
- మొట్టమొదటి సారిగా క్యూఆర్ కోడ్ అమలు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

8 లో















# కలం ప్రెస్ క్లబ్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**అశ్వారావుపేట, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గల అశ్వరావుపేట మండలంలో అశ్వరావుపేట నియోజకవర్గం స్థాయిలో. కలం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఈ కలం క్లబ్ అధ్యక్షులుగా! ఎస్ కె అన్వర్ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అన్వర్ మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల పక్షాన కలం ప్రెస్ క్లబ్ పోరాడుతుందని ఆయన దిమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు హాజరయ్యారు. అధ్యక్షుని గా ఎస్.కె. అన్వర్ ని కలం ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ కలం ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు, ఎస్.కె అన్వర్, రాయల్ పోలయ్య, ,నూనె సత్యనారాయణ, సీతారాములు, రవి చారి, రామకృష్ణ సాంబ, గంగాధర్, రాంబాబు, ప్రశాంత్ గౌడ్ తదితరులతో ఈ కార్యక్రమాన్ని జరపడం జరిగింది . కలం ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ అశ్వరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు పంచడం జరిగింది.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుక



**వైరా, మార్చి 29 (మనం న్యూస్) :** వైరాలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఘనంగా జరుపుకున్నారు తొలుత వైరా మండల అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు పార్టీ జెండా ఆవిష్కరించారు కేక్ కట్ చేసి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలుపుకున్నారు జై టిడిపి నినాదాలు చేశారు అనంతరం పార్టీ కార్యాలయం నుంచి పార్టీ జెండా చేత భూని ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైరా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కలప రవాణా వివాదంలో ఇరు వర్గాలపై కేసు నమోదు

# విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ను బెదిరించిన ఇరువర్గాలు

**బోనకల్, మార్చ్ 29 (మనం న్యూస్) :** మండలంలో అక్రమ కలప రవాణా వివాదం గురించి తేది: 28-03-2023న బోనకల్ పోలీస్ స్టేషన్ నందు రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రావినూతలకు చెందిన ఇరు వర్గాల వారు, వారికి ఉన్న పాత కక్షలను మనస్సులో పెట్టుకొని, పోలీస్ స్టేషన్ ఆవరణలో కొట్టు కోను చుండగా స్టేషన్ నందు విధులలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ టి వెంకటేశ్వర్లు అడ్డుకోవడంతో బెదిరించి, నేట్టి వేసి విధులకు ఆటంకం కలిగించి పోలీస్ స్టేషన్ కు చెందిన కుర్చీ, డస్ట్ పిన్ లను ధ్వంసం చేసిన ఇరు వర్గాల వారిపై కేసున మోదు చేసి విచారణ అనంతరం రిమాండ్ కు తరలించినట్లు బోనకల్ ఎస్సై తేజావత్ కవిత తెలిపారు.

# శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవం

**ఏర్రుపాలెం ,మార్చ్28 (మనం న్యూస్):** మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు నిర్వహించబడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8 వ రోజు చైత్ర శుద్ధ అష్టమి బుధవారం ఉదయం 7-00 గంటల నుండి నిత్య పూజలు, అనుష్టానములు, మండపారాధనలు మరియు హోమములు, 8 గంటలకు గోపూజ కార్యక్రమం, ఉదయం 10-00 గంటలకు పుష్ప యాగం నిర్వహించడం జరిగినది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. సాయంత్రం 5-00 గంటలకు వాహన సేవగా గరుడ వాహనంపై శ్రీ స్వామి వారు గిరి ప్రదక్షిణ గావించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బి.శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి సిఐ మురళి కి ఆహ్వానం



**మధిర, మార్చి 28 (మనం న్యూస్)**:శ్రీరామనవమి రోజున జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం నకు మధిర సిఐ మురళి కి వారి కార్యాలయం లో ఆహ్వాన పత్రికను అందించి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన వలసిందిగా మధిర రామాలయ కమిటీ చైర్మన్ పల్లెపోతులు ప్రసాదరావు మరియు కార్యవర్గం సభ్యులు పంతంగి శేషగిరి, చలువాది కృష్ణమూర్తి ఆహ్వానించారు.

# భక్తులకు సౌకర్యాల పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు

- సేద తీరేందుకు సత్రాలు, లాడ్జిలు కరువు
- ఎండలో ఇబ్బంది పడుతున్న వేలాది మంది భక్తులు
- భోజనాలకు ఇబ్బంది
- ఒక్కరోజు లాడ్జి రూమ్ రెంట్ రూ.10,000
- అధికారులకు మాత్రం సకల సౌకర్యాలు





**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాచల రామాలయం కళ్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు శ్రీరామనవమి ,పట్టాభిషేకం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న అధికారులు భక్తులు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంటేనే ఒక ప్రత్యేకత. స్వామివారి కళ్యాణం వీక్షించాలని చిన్న పిల్లలు నుంచి పండు ముసలి వరకు భద్రాచలం వస్తూ ఉంటారు. అధికారులు మాత్రం సమావేశాలు పెట్టి భక్తులకు ఎలాంటి అస్వాక్యం కలగరాదు, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయి అధికారులు మీటింగ్లు ఏర్పాటు చేయటం తీర వాస్తవ పరిస్థితులు చూస్తే ప్రజలు సేద తీరేందుకు దేవస్థానం కాటేజీలు గాని ప్రైవేట్ లాడ్జిలు గాని సామాన్య భక్తులకు అందుబాటులో ఉండటం లేదు. భద్రాచలంలో ఉన్న ప్రైవేట్ లాడ్జిల్లాని రెవెన్యూ, పోలీస్ శాఖ తమ అధీనంలోకి తీసుకొని విధులు నిర్వహించే అధికారులకు కేటాయించడం వలన భక్తులకు ఎకామిడేషన్ అనేది కాగితలకి పరిమితం.



బుధవారం నుంచి భక్తులు వేల సంఖ్యలో భద్రాచలం వచ్చి లాడ్జీలు, సత్రాలు దొరక్క కరకట్ట చెట్ల కిందే పడిగాపులు కావలసిన పరిస్థితి. వీరికి భోజనం సదుపాయాలు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు. శ్రీరామనవమి, ముక్కోటి ప్రత్యేకత కలిగిన పండుగలకు రివ్యూ మీటింగ్లు పెట్టి భక్తులే మనకు అతిథులు అని చెప్పే అధికారులు కనీసం వందమందికి కూడా వసతి కల్పించడంలో విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు .

**ప్రజల రక్తాన్ని గుంజుకుంటున్న ప్రైవేట్ లాడ్జీలు....**

ఒకరోజు గాను ఏసీ రూము 12000 నాన్ ఏసీ రూమ్ 8000 ప్యాకేజ్ డీటెయిల్స్ 29, 30 ,31 గాను చెల్లించాల్సిన డబ్బులు 30,000 వేలు, భద్రాచలంలో ఉన్న ప్రైవేటు లాడ్జిల్లో సగం ప్రైవేట్ లాడ్జిలు ఎందుకు భద్రాచలం ఆన్లైన్ డాట్ కామ్ లో పొందుపరచలేదు. అధికారులు ఏ విధంగా దీనికి సహకరించారు.కళ్యాణానికి వచ్చే భక్తులకి తగు న్యాయం



చేయాలని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మాదిగలను అన్ని పార్టీలు మోసం చేశాయి : ఎంఎస్పి నేత ఏపూరి



**కల్లూరు మార్చి29 (మనం న్యూస్):** అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సి వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బి జె పి, కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేసిందని పార్లమెంటరి సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటుందని మాదిగల మహాసంగ్రామ పాదయాత్ర కల్లూరికి చేరుకున్న సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావుమాదిగ అన్నారు. ఎం ఎస్ పి జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మాదిగల సంగ్రామ మహా పాదయాత్ర బుధవారం గోకవరం, బత్తులపల్లి, కప్పల బంధం మీదిగా కల్లూరు ప్రధాన కూడలికి చేరుకుంది. ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఎం ఎస్ పి నేతలు మాట్లాడుతూ వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని, పార్లమెంటు సమావేశాల్లో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావట్లేదని అన్నారు. ప్రతిపక్ష నేతలు అధికార పార్టీని ప్రశ్నిస్తే వర్గీకరణ జరగదని ప్రశ్నించారు. పార్లమెంటరిని స్తంభింపజేసి ఎన్నో బిల్లులను ఆమోదింపజేసిన బిజెపి ప్రభుత్వం మాదిగల విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. వర్గీకరణ చేయకుండా హైదరాబాద్ గడ్డ పై బిజెపి నేతలు ఎలా అడుగుపెడతారో చూస్తాం అంటూ బీజేపీ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్గీకరణ పోరాటంలో 2017 లో జరిగిన సంఘటన కు స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడు రోజుల్లో అసెంబ్లీలో చర్చించి వర్గీకరణ బిల్లు పెట్టిస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు అతీలేదు గతి లేదని అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న వర్గీకరణ పోరాటంలో కర్ణాటకలో సదాశివ కమిషన్ వేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటరీ ఆమోదం కోసం పంపించడం జరిగిందని ఐదు సంవత్సరాల క్రితం హామీ ఇచ్చిన కెసిఆర్ మాదిగలపై ఎంతటి నిర్లక్ష్యం వహిస్తున్నాడో అర్థం చేసుకోవాలని అన్నారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలపై నిర్లక్ష్యం వేడనందుకే మహాసంగ్రామం పాదయాత్ర చేస్తున్నామని ఏప్రిల్ 4న హైదరాబాదు ఆంధ్రదేశంలో విజయవాడ దిగ్బంధ కార్యక్రమాలు ఉంటాయని మాదిగలు ఐక్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేసి వర్గీకరణ సాధించుకునేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం సమన్వయకర్త కొలికపోగు వెంకటేశ్వరావు, పాదయాత్ర రథసారథి దారెల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల ఎంఎస్పి నాయకులు నల్లగట్ల కోటేశ్వరావు, నల్లగట్ల వేణు ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సురేష్ , కల్లూరు వార్డు సభ్యులు వెంకట్, ఎంపీటీసీ కొండూరు కిరణ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు బొక్క వెంకటేశ్వరావు, చాట్ల రంజిత్, పరిగడుపు రాము, ఖమ్మంపాటి పుల్లారావు, పెంటయ్య, జొన్నలగడ్డ నవీన్, రాయల సుందరం, లక్ష్మణ్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల చెరువు ఆక్రమించి చేపల చెరువులు నిర్మాణం చేసిన వాటిని తొలగించాలి

## – జల సౌధలో ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్)కు ఆయకట్టు రైతుల వినతి




**ఖమ్మం, మార్చి 29 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గం పరిధిలో కొణిజర్ల రెవెన్యూ మండలం లాలాపురం తుమ్మల చెరువు ఆక్రమించి చేపల చెరువులు నిర్మాణం చేసిన వాటిని తొలిగించాలని ఆయకట్టు రైతులు జల సౌధ లో ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఆయకట్టు రైతులు అనేక ఉద్యమాలు చేసి జిల్లా అధికారులకు విన్నవించినా ప్రభుత్వ చెరువు ఆక్రమణ నుంచి తొలిగిస్తామని నేటికి అమలు చేయడం లేదని అన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్ శాఖల అధికారులు సర్వే చేసి ప్రభుత్వ చెరువు తుమ్మల చెరువు ఆక్రమించి చేపల చెరువుల నిర్మాణం జరిగిందని నిర్ధారణ చేసి కూడా తొలిగించకుండా జాప్యం చేయడం అనేక అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. ప్రభుత్వ చెరువుల ఆక్రమణపై చర్య తీసుకోవాలి లేకపోతే రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళనల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, ప్రభాకరరావు, గోపాలరావు, కోటయ్య రైతులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయం లేని బిఆర్ఎస్ నాయకులా విమర్శలు చేసేది

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :**




భద్రాచలం లో పొంగులేటి, తెలం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల బాధ్యులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీలోని నాయకులు రెండుగా చీలిపోయి మా నాయకుడు భద్రాచలం ఎం.ఎల్.ఎ. అభ్యర్థి తెల్లం వెంకట్రావు పై చవాకులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించినారు. చెట్టు ఎక్కి దాని కొమ్మను నరుక్కునే స్థితిలో బి.ఆర్.ఎస్. నాయకులు ఉన్నారని, పార్టీ ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేసే స్థితిలో మండల నాయకత్వం లేదని అటువంటి వారు మాపై నిందలు వేయటమా? భద్రాచలం అభివృద్ధి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిధులు నుంచి కాదని ఊరిలో జరిగిన అభివృద్ధి కేవలం పంచాయితీ నిధులు నుంచేనని అది కూడా తెలియన నాయకులు బి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్నారు అని విమర్శించారు. మండల నాయకులు బొంబోతుల రాజీవ్ మాట్లాడుతూ భద్రాచలం ఎం.ఎల్.ఎ. టికెటు సి.పి.ఎం. వారికి కేటాయిస్తున్నారని, దీనిపై మేము ఎటువంటి ఆరోపనలు చేయలేదని దాని వలన బి.ఆర్.ఎస్. పార్టీకి నష్టం తప్ప మాకు గాని, మా నాయకుడు భద్రాచలం ఎం.ఎల్.ఎ. అభ్యర్థి తెల్లం వెంకట్రావు కి నష్టం జరుగదని, మా అభ్యర్థి గెలుపు తథ్యమని బి.ఆర్.ఎస్. నాయకులు ఓర్వలేక పోతున్నారు. ఈ రోజు భద్రాచలానికి కోటి రూపాయలు నిధులు వచ్చాయంటే కేవలం మా నాయకుడు మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనన్న వలనే అని భద్రాచలం బి.ఆర్.ఎస్. నాయకులు తెలుసుకోవాలని అన్నారు. మండల నాయకులు ఎం.డి. నవాబ్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం రాష్ట్ర కార్యదర్శి నియోజక వర్గ ఇంఛార్జ్ గా ఉన్న డా: తెల్లం వెంకట్రావు . అనారోగ్య పాలు అయితే కనీసం జిల్లా అధ్యక్షుడు అయినటువంటి రేగా కాంతారావు పరామర్శించటానికి కూడా రాలేదు, అలాగే ఆయన యొక్క పదవిని వేరే వాళ్లకి కేటాయించటానికి డాక్టర్ కి పొమ్మన లేక కుంపటి పెట్టి బయటకు పంపటం జరిగింది అని తెలియజేశారు .ఈ సమావేశంలో మండల నాయకులు రత్నం రజనీకాంత్, మండల యూత్ గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, బండారు అజయ్, మండల మహిళా నాయకురాలు జాస్తి గంగా భారతి, పిట్టల లక్ష్మికాంతం, ఎక్స్ ఎం.పి.టి.సి. కోర్సా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పోషకాలున్నవి చిరుధాన్యాలు

## – పోషణ పక్వాడా కార్యక్రమంలో సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్
## – గర్భిణీ బాలింతలకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ పిఓ

**కల్లూరు, మార్చి 29 (మనం న్యూస్):**
రాష్ట్రంలో మాత, శిశు మరణాల సంఖ్యను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషణ అభియాన కార్యక్రమాన్ని ప్రారంభించారని బుధవారం యర్రబోయినపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ సమక్షంలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్న తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్, ఏ సి డి పి ఓ రత్న, చంద్రుపట్ల సెక్టార్ సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ అత్యంత పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు గర్భిణీలకు,బాలింతలకు, పిల్లలకు ,వృద్ధులకు ఆరోగ్యవంతమైన, బలవర్ధకమైన ఆహారమని అన్నారు. మాత శిశు మరణాలు కేవలం పోషకాహార లోపం వల్లే జరుగుతున్నాయని తగిన పోషకాహార విలువలు ఉన్న ఆహార పదార్థాలు అందిస్తే ఆరోగ్యవంతమైన తల్లి పిల్లలను చూడవచ్చని తెలిపారు. గడ్డి జాతి పంట చిన్న గింజలు కలిగిన ఆహార ధాన్యాలు కావడం, ఎక్కువ తీసి పదార్థం కలిగి ఉండటం వల్ల త్వరగా అరిగిపోయి శరీరానికి శక్తిని అందించి అలసట లేకుండా చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా మాంసకృతులు 10% విటమిన్ బి12 బి 17 బి 6 ఉండడంవల్ల పిల్లలకు వృద్ధులకు అత్యంత ప్రయోజనకరమని అన్నారు. పూర్వీకులు ఆహార ధాన్యాలుగా చిరుధాన్యాలనే వాడేవారిని అందుకే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపారని తెలిపారు. అటువంటి జీవితాన్ని మన బిడ్డలకు అందించాలంటే ఆహార ధాన్యాలుగా చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, కొర్రలు, వరిగలు, రాగులు వీటితోపాటు వరకు, కుల్తై, కుసుములు, అరికెలు, అండ కొర్రలు, సామలు, ఊదలు మార్కెట్లో దొరుకుతాయని తెలిపారు. ఇప్పటికీ అవగాహన లేక పుట్టబోయే బిడ్డలకు సరైన ఆరోగ్యం ఇవ్వలేకపోతున్నామని అన్నారు. పోషణ అభియాన కార్యక్రమంతో రక్తహీనత, ఆకుకూరలపై అవగాహన వంటి అంశాలపై అవగాహన కల్పించామని ప్రస్తుతం చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం కోసం పోషణ పక్షం పేరిట మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు 15 రోజులు పాటు పోషణపక్వాడా కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమర్లపూడి సామ్రాజ్యం, గ్రామ సెక్రెటరీ నవీన్, అంగనవాడిలు ఆదిలక్ష్మి ,విజయలక్ష్మి ,యశోద ఆశా వర్కర్లు తిరుమలమ్మ, సువార్త ,మణి, గ్రామ దీపిక దేవమణి, బాలింతలు గర్భిణీలు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, మార్చి 29 (మనం న్యూస్ ):**



హైదరాబాదు నందు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గ కలిసి సత్తుపల్లి నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణ పనులకు వినతి పత్రాలను అందజేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సత్తుపల్లి నుండి మర్లపాడుకు వయ సదాశివునిపాలెం భీమవరం మీదుగా డబుల్ లైన్ బి. టి రోడ్డు, కోండ్రుపాడు నుండి లంకసాగర్ వరకు బిటి రోడ్డు, నూతనకల్ – గూడూరు మధ్య హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

# అన్నదానం నిర్వహించిన ఎన్టీఆర్ విగ్రహ కూడలి మిత్రబృందం

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్):**



శ్రీ రామ నవమి సందర్భంగా కాలి నడకన ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నుండి వస్తున్న రామ భక్తులకు కూనవరం రోడ్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం నాడు ఉదయం 500 మందికి అల్పాహారం, మధ్యాహ్నం 3000 మందికి అన్నదానం నిర్వహించిన కూనవరం రోడ్ ఎన్టీఆర్ విగ్రహ కూడలి మిత్రబృందం.

# కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మూడు రోజులు వర్క్ షాప్

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు సాఫ్ట్ , కమ్యూనికేషన్ స్కిల్స్ పై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహణ జరిగినది. ఈ వర్క్ షాప్ కు ఆంటోనీ రిసోర్స్ పర్సన్ గా విద్యార్థులకు భావ వ్యక్తీకరణ, కార్పొరేట్ మేనేజ్ మెంట్ పైన సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య , టీఎస్ కేసి ఇంచార్జ్ యస్.శ్యామ్ ప్రసాద్, మెంటార్ పూర్ణిమ, నరేందర్ రెడ్డి,కామేశ్వరరావు,అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నార.

# పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న గిరినేతలు

**చర్ల, మార్చి 29 (మనం న్యూస్) :**



చర్ల మేజర్ గ్రామపంచాయతీ పశువుల సొంత వేలం పాట విషయంలో గతంలో నిర్వహించిన పశువుల సంత వేలం ద్వారా గణనీయంగా పంచాయతీకి ఆదాయం సమకూరుతే సోమవారం జరిగిన సంత వేలం పాటను కొంతమంది బడా గిరి జ నేతరులు అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని, బినామీలుగా కొనసాగుతూ, పంచాయతీ ఆదాయానికి గండి కొడు తూ అక్రమ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పాటదారుని ఇన్కమ్ టాక్స్ వివరాలు వెల్లడించాలని సంబంధిత అధికారులను గోండ్వానా సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోనకల్, మార్చి 29 (మనం న్యూస్) :**



బోనకల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగు వారి పౌరుషానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం తో పాటు బీసీలకు రాజకీయాల్లో స్థానం కల్పించడం,జనతా వస్త్రాలు, ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు,వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పక్కా గృహాలు,2 రూపాయలకే కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ వ్యవస్థ రద్దు చేయడం లాంటి ఎన్నో సంస్కరణలు తో పరిపాలన కొనసాగించాలని, నాటి నుండి నేటి వరకు తెలుగువారి అభివృద్ధి కోసం తెలుగుదేశం పాటుపడుతుందని అన్నారు. తెలుగుజాతి ఉన్నత కాలం తెలుగుదేశం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాగం రమేష్,నందమూరి సత్యనారాయణ మైనేని రవికుమార్,బానోతు శివాల నాయక్,మంద నరేందర్ తూము పురుషోత్తంరావు చిత్రాల వెంకటేశ్వర్లు సాదినేని సీతా రామారావు, మామిళ్ళ కోటేశ్వరరావు చావా శేషగిరిరావు, షేక్ ఖాసీం సాహెబ్ ,కన్నెపొగు రవిందర్,పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంపై సీఎం కేసీఆర్‌కు సవతి తల్లి ప్రేమ ఉందని మరొకసారి నిరూపించారు

**– భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య**

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :** తెలంగాణ ఏర్పాటు నుండి సీఎం కేసీఆర్ భద్రాచలం ప్రాంతం పై వివక్షత చూపుతున్నారని,దానికి నిరూపణగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి కేవలం కోటి రూపాయలు నిధులు ప్రకటించటం వారి భద్రాచలం ప్రాంతం పై వారికున్న వివక్షతను మరొకసారి నిరూపించుకున్నారని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఘాటుగా స్పందించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలా ప్రాంతం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి దేశంలోని నలుమూలల నుంచి భక్తులు కాలినడకన వివిధ రకాలుగా భద్రాచలం ప్రాంతానికి వస్తారని ,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి, కళ్యాణానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం భద్రాచలా దేవస్థానం వారు ,గ్రామపంచాయతీ వారు కలిసి సుమారు రెండు నుంచి మూడు కోట్ల రూపాయలకు వ్యయంతో కళ్యాణం జరిపిస్తారని,కానీ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ నిన్న విడుదల చేసిన ప్రకటనలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి కెసిఆర్ కోటి రూపాయల నిధులు కేటాయించారని చెప్పటం చాలా బాధను కలిగించిందని ఎమ్మెల్యే వీరయ్య విమర్శించారు.



# దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లు పంపిణీ

**తల్లాడ, మార్చి 29 (మనం న్యూస్) :** తల్లాడ మండల పరిధిలో గోపాలపేట గ్రామంలో వికలాంగులకు ఆర్టీసీ ఇస్తున్న రాయితీపై బస్ పాసులను బుధవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో వికలాంగులకు వందమందికి బస్సు పాసులను అందజేశారు గోపాలపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాళ్లూరు శ్రీనివాసరావు సీనియర్ పాత్రికేయుడు తాళ్లూరి దర్గయ్య వారి తండ్రి రాములు అన్నయ్య తాళ్లూరు పుల్లయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఉన్న వికలాంగులకు ఈ సందర్భంగా గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు నుండి గోపాలపేట గ్రామానికి తాళ్లూరి రాములు తన కుమారుడు తాళ్లూరి పుల్లయ్య ఎన్నో సేవలు అందించారు అన్నారు తాళ్లూరి రాములు కుమారుడు తాళ్లూరి శ్రీనివాసరావు తమ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తించటం మాకెంతో గర్వకారణమని అన్నారు భవిష్యత్తులో మరెన్నో సహాయ సహకారాలు అందించాలని కోరారు గోపాలపేట గ్రామానికి అచ్చమ్మ ఆమె కుమారుడు రాములు ఇతని కుమారుడు పుల్లయ్య విశేషంగా సేవలందించారని సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు తాళ్లూరి కుటుంబ సభ్యులకు మా గ్రామం రుణపడి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణయ్య గ్రామ పెద్దలు కూచిపూడి వెంకటయ్య కూచిపూడి గోపాలరావు అంగన్వాడి టీచర్ సావిత్రి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భూక్య పర్మ పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్ టీచర్ ఎస్ కే నజీమా వికలాంగులు కోన కృష్ణయ్య తుళ్లూరు వెంకటయ్య సంబంధిత గ్రామ ప్రజలు హాజరయ్యారు.



# ఘనంగా పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం

**దమ్మపేట, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ కిసరి లక్ష్మీ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఖమ్మం నుంచి విచ్చేసిన కౌ వుల గురించి ఈంత మంది కౌ వుల మధ్య మాట్లాడే అదృష్టం రావడం నాకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి తెలుగు భాషా పాండిత్యాన్ని పుస్తక రూపంలో పాటల రూపంలో అందజేసిన ఉరి మళ్ల సునంద ను ప్రత్యేకంగా అభినందించారు అలాగే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి స్కూళ్లలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తెలుగు భాష పై శ్రద్ధ పెరుగుతుందని ఆమె అన్నారు తదనంతరం ఉరి మల్ల సునంద మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చిరు స్వరాలు అనే పాటల పుస్తకాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలలచే రాయించడం జరిగిందని అలాగే నాగుపల్లి విద్యార్థులచే నాగుపల్లి కథ దివ్వెలు అలాగే నాగుపల్లి కవిత మువ్వలు అనే పుస్తకాన్ని పిల్లలు రాసిన పాటలు కథలు ద్వారా ఈ పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది అని ఆమె తెలియజేశారు తదనంతరం ఖమ్మం నుండి విచ్చేసిన కౌ వులు మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమాన్ని పిల్లలచే కవితలు కథలు పాటలు రాయించటం చాలా గొప్ప కార్యక్రమాన్ని వారు తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలకు ఎంఈఓ కిసరి లక్ష్మికి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు టీ ఉపేందర్ రెడ్డి కే శ్రీనివాసరావు ఎస్ పార్థసారథి ఎస్.కె మహబూబా బాషా సిహెచ్ శ్రీనివాసరావు పి దేవకీదేవి వి కోటేశ్వరరావు బి మధు వి సునంద తదితరులు పాల్గొన్నారు



# నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, మార్చి 29 (మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశవ్యాప్తంగా జరుపుకునే అచ్చమైన పండగ శ్రీరామనవమి అని రాష్ట్రంలో తెలుగు వాకిలన్నీ పండగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని పండగ సందర్భంగా బంధువులు,మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో,సంతోషంగా గడపాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. లోకకళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందారని, యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమని ఆయన తల్లిదండ్రుల పట్ల,తమ్ముళ్ల పట్ల,భార్యపట్ల చూపించిన గౌరవము అభిమానము ప్రస్తుత కుటుంబ వ్యవస్థకు ఆదర్శనీయమని అంతేకాకుండా తన రాజ్యంలోని ప్రజల పట్ల తాను చూపిన ప్రేమాభిమానాలు రాజు అంటే రాముడు లా ఉండాలనే అంతగా పరిఢవిల్లిం దని ఆయన ఆశీస్సులు యావత్తు మానవాళికి ఎల్లవేళలా తోడుండాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# భద్రాద్రి జల ప్రసాదంను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో దివిస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జల ప్రసాదం పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీటి 6 ప్లాంట్ లను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. దివిస్ లాబొరేటరీస్ వారు సుమారు 6 కోట్ల 34 లక్షల తో తెలంగాణ లోని ప్రముఖ ఆలయాల్లో 37 మంచి నీటి ప్లాంట్ లను ఏర్పాటు చేసారని ఒక యాదాద్రి లోనే 17ప్లాంట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివిస్ లాబొరేటరీస్ వారికి భగవంతుడి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు దేవాలయాల్లో దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అను దీప్ ,ఆలయ ఈవో రమాదేవి, దివిస్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు సౌకర్యాల పేరుతో కోట్లు ఖర్చు చేస్తున్న అధికారులు

**– సేద తీరేందుకు సత్రాలు, లాడ్జిలు కరువు**

**– ఎండలో ఇబ్బంది పడుతున్న వేలాది మంది భక్తులు**

**– భోజనాలకు ఇబ్బంది**

**– ఒక్కరోజు లాడ్జి రూమ్ రెంట్ రూ.10,000**

**– అధికారులకు మాత్రం సకల సౌకర్యాలు**

**భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాచల రామాలయం కళ్యాణానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు శ్రీరామనవమి ,పట్టాభిషేకం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న అధికారులు భక్తులు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంటేనే ఒక ప్రత్యేకత. స్వామివారి కళ్యాణం వీక్షించాలని చిన్న పిల్లలు నుంచి పండు ముసలి వరకు భద్రాచలం వస్తూ ఉంటారు. అధికారులు మాత్రం సమావేశాలు పెట్టి భక్తులకు ఎలాంటి అస్వాక్యం కలగరాదు, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా స్థాయి అధికారులు మీటింగ్లు ఏర్పాటు చేయటం తీర వాస్తవ పరిస్థితులు చూస్తే ప్రజలు సేద తీరేందుకు దేవస్థానం కాటేజీలు గాని ప్రైవేట్ లాడ్జిలు గాని సామాన్య భక్తులకు అందుబాటులో ఉండటం లేదు. భద్రాచలంలో ఉన్న ప్రైవేట్ లాడ్జిల్లాని రెవెన్యూ, పోలీస్ శాఖ తమ అధీనంలోకి తీసుకొని విధులు నిర్వహించే అధికారులకు కేటాయించడం వలన భక్తులకు ఎకామిడేషన్ అనేది కాగితంలకి పరిమితం. బుధవారం నుంచి భక్తులు వేల సంఖ్యలో భద్రాచలం వచ్చి లాడ్జీలు, సత్రాలు దొరక్క కరకట్ట చెట్ల కిందే పడిగాపులు కావలసిన పరిస్థితి. వీరికి భోజనం సదుపాయాలు కూడా అధికారులు ఏర్పాటు చేయలేదు. శ్రీరామనవమి, ముక్కోటి ప్రత్యేకత కలిగిన పండుగలకు రివ్యూ మీటింగ్లు పెట్టి భక్తులే మనకు అతిథులు అని చెప్పే అధికారులు కనీసం వందమందికి కూడా వసతి కల్పించడంలో విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు .



**ప్రజల రక్తాన్ని గుంజుకుంటున్న ప్రైవేట్ లాడ్జీలు....**

ఒకరోజు గాను ఏసీ రూము 12000 నాన్ ఏసీ రూమ్ 8000 ప్యాకేజ్ డీటెయిల్స్ 29, 30 ,31 గాను చెల్లించాల్సిన డబ్బులు 30,000 వేలు భద్రాచలంలో ఉన్న ప్రైవేటు లాడ్జిల్లో సగం ప్రైవేట్ లాడ్జిలు ఎందుకు భద్రాచలం ఆన్లైన్ డాట్ కామ్ లో పొందుపరచలేదు. అధికారులు ఏ విధంగా దీనికి సహకరించారు.కళ్యాణానికి వచ్చే భక్తులకి తగు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్రాన్ని నిలదీయాలి

**– ఎన్నికల హామీలు అమలు చేసి కేసీఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**– పాలకులను ప్రశ్నించేందుకే ఏప్రిల్ 14 నుంచి 'సిపిఐ ప్రజాచైతన్య యాత్ర'లు**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (మనం ప్రతినిధి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా మారిందని, దీన్ని నియంత్రించి గద్దె దించేందుకు ప్రతిపక్షాలు ఏకమై దేశాన్ని పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం గుత్తుల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం రపజాస్వామ్య వ్యవస్థతోపాటు ఫెడరిలిజాన్ని పూర్తిగా నాశనం చేయడానికి పూనుకుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ వారిపై ఉక్కుపాదం మోపుతోందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయాలనే కుట్రలతోనే వారిపై అవినీతి ఆరోపణలు రుద్దుతూ ఈడీ, సిబీఐ, ఇన్ కంటాక్స్ సంస్థలతో కేసులు పెట్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటోందన్నారు. జాతీయ సంపదను కార్పోరేట్లకు పంచిపెడుతూ దేశాన్ని అదోగతిపాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ప్రతిపక్షాలు, ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపిని కాలుమోపకుండా చేసేందుకే ఏప్రిల్ 14 నుంచి నెలరోజులపాటు భద్రాది జిల్లాలో చేపడుతున్న ప్రజాచైతన్య యాత్రలు, ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెల్లి చైతన్యవంతం చేయాల్సిన భాద్యతను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు స్వీకరించాలని పిలుపునిచ్చారు. ₹సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ₹ రెండు దఫాలుగా గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకంలో వైఫల్యం చెందడంతో గృహలక్ష్మి పథకం పేరుతో రూ. 3లక్షలు ఇస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఈ పథకానికి సంబందించి విధివిధానాలు ప్రకటించకపోవడం సరైంది కాదన్నారు. కమ్యూనిస్టు పార్టీల పోరాటంతో పోడు పట్టాలు ఇస్తామని ప్రకటించిన కేసీఆర్కు పట్టాలు జారీ చేసేందుకు ఇంకెంతకాలం పడుతుందో సమాదానం చెప్పాలన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 2,99,748 ఎకరాలకు పోడు పట్టాలు అందించాలని, జిల్లాలో నిర్మిస్తున్న సీతారామా ప్రాజెక్టుకు సంబందించి ఆయకట్టు పెంచి జిల్లా రైతాంగానికి మేలు చేయాలని, ప్రగళ్ళపల్లి, రోళ్ళపాడు, పులుసుబొంత ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి కేసీఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, ఏపూరి బ్రహ్మం, ఎస్.సలీమ్, నరాటి ప్రసాద్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, యార్లగడ్డ భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార పక్షోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ

**– శ్రీమంతాలు, అక్షరాభ్యాసం చేయించిన రేగా కాళిక**



**కరకగూడెం, మార్చి 29 (మనం న్యూస్):** ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ విజయలక్ష్మి అధ్యక్షతన సమత్ బట్టుపల్లి అంగన్వాడి కార్యాలయం నందు పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రేగా కాళిక హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట ప్రభుత్వం బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లల కోసం వారి ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలు ఐసిడిసిఎస్ ద్వారా నిర్వహిస్తుందని ఆమె అన్నారు. పిల్లలు అంగన్వాడి పాఠశాలలో తమ విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారని పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులు, ఆయాలు, మెనూ పాటించాలని ఆమె అన్నారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన గుడ్డు పాలు క్రమం తప్పకుండా అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎం త్రిగుణ. అంగన్వాడి సూపర్వైజర్ భద్రమ్మ ,రాజమణి, ఉప సర్పంచ్ రావుల రవి, మండలంలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు,పెన్నులు పంపిణీ



**ఖమ్మం రూరల్, మార్చి 29 (మనం న్యూస్) :** మండలంలోని తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు బుధవారం ఆంధ్ర బ్యాంక్ కర్షక సేవా సమితి వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి పరీక్ష ఫ్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైయఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు జక్కంపూడి కృష్ణ,నాయకులు వింజం నవీన్, మల్లారపు లక్ష్మణ్,దొడ్డ లక్ష్మణ్,బోడపట్ల శ్రీను,జాలా ఉపేందర్, దోనోజు శివ,సైదులు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి,ఉపాధ్యాయులు యాదగిరి, వీరబాబు,శాంతి శ్రీ,పార్వతీ,రోజా రాణి,సంధ్య,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పలు రహదారుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**పినపాక, మార్చి 29 (మనం న్యూస్) :** పినపాక మండల వ్యాప్తంగా 10 గ్రామాలకు బీటీ రహదారులు నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు నిధులను మంజూరు చేయించిన తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు పినపాక బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విప్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక మండలంలో అభివృద్ధిని నిధులు భారీగా మంజూరయ్యాయన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాసుబాబు, సత్తిబాబు,భవానీ శంకర్,బుల్లిబాబు, వెంకట్ రెడ్డి,కోడం నరసింహ రావు, ఎంపీటీసీ కాయం శేఖర్, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ జిఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్నులు, పరీక్ష పాడ్స్ పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (మనం ప్రతినిధి) :** డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాస్ రావు ఆదేశానుసారం బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీ, చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవి పల్లి మండలాల్లోని ఉన్నత పాఠశాలలో ఈరోజు ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల వారికి 1100 ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను ఉచితంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, హెల్త్ డైరెక్టర్ సోదరుడు గడల భాస్కర్, డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్టు సభ్యులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క బద్ద పోచమ్మ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు

**– ప్రజా ప్రతినిధులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం**



**పినపాక, మార్చి 29 (మనం న్యూస్) :** పినపాక మండలం సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లో దేవనగరం గ్రామంలో వెలిసిన శ్రీ సమ్మక్క సారక్క బద్ది పోచమ్మ దేవాలయంలో జాతర అనంతరం నిర్వహించే తిరుగువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పినపాక మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తోలం వంశీయులు ఎంపీపీ గుమ్మడి గాంధీ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మొగిలిపల్లి నర్సింహారావు, ఎంపిటిసి ఖాయం శేఖర్ లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవరబాల తొలెం నాగయ్య, రాంబాబు, శ్రీను, రవీందర్, జనార్ధన్ ,గోవర్ధన్, ఆలయ పూజారులు మద్దెల పటేల్ ,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతం



**దమ్మపేట, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దిబ్బగూడెం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలోని భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక సర్పంచ్ రూప్ సింగ్ చేతుల మీదుగా చీరలు తాంబూలాలను అందజేయటం జరిగింది అలాగే సిడిపిఓ విజ్యోతి మాట్లాడుతూ మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది అదేవిధంగా మిల్లెట్స్ తో స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటరాజు ఎంపీటీసీ నాయుడు శ్రీను మల్కారం సర్పంచ్ రూప్ సింగ్ ఉపాధ్యాయులు జోగయ్య సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు ఆశాలు పాల్గొన్నారు

# కే ఎల్ పి మహాలక్ష్మి కంపెనీ నందు గేట్ మీటింగ్ జరిపిన జడ్పిటిసి పోశం, టిజీబీకేఎస్ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రావు

**మణుగూరు, మార్చి 29 (మనం న్యూస్) :** ప్రభుత్వ విప్ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఓబీ యూనియన్ గౌరవ అధ్యక్షులు గౌరవనీయులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు కే ఎల్ పి మహాలక్ష్మి కంపెనీ నందు గేట్ మీటింగ్ జరుపబడింది ఈ కార్యక్రమానికి మణుగూరు మండలం జెడ్పిటిసి బిఆర్ ఎస్ ఓబీ యూనియన్ సలహాదారులు పోశం నరసింహ రావు టిజీబీకేఎస్ ఉపాధ్యక్షులు ఓబి యూనియన్ సలహాదారులు వుకంటి ప్రభాకర్ రావు నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు కత్తు రాము టౌన్ అధ్యక్షులు అడపా అప్పారావు టౌన్ సెక్రటరీ బోశెట్టి నవీన్ కార్మికులు చే గేట్ మీటింగ్ జరిపారు.ప్రభాకర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ఓబీ యూనియన్ అధ్యక్షులు గౌరవనీయులు రేగా కాంతారావు చలవతో ఈ రోజున కార్మికు యొక్క హక్కులను సాధించుకోగలిగామని అంతేకాకుండా పెట్రోల్ ఎలివేన్స్ మెడికల్ బిల్ 10 పి హెచ్డి లు కార్మికుల ఉద్యోగ భద్రతను నాణ్యత మైన టిఫిన్ సాధించుకోగలిగాం ప్రతి ఒక్క కార్మికుడు బి ఆర్ ఎస్ ఓబీ యూనియన్ కు కట్టుబడి ఉండాలని ప్రతి కార్మికుడు అన్నదమ్ముల భావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.



అదేవిధంగా జడ్పిటిసి పోశం నరసింహారావు మాట్లాడుతూ గతకాలంలో ఓబీకి సంబంధించిన మేనేజ్మెంట్ కార్మికుల పట్ల చాలా అరాచకాలకి పాల్పడేవారని అంతే కాకుండా గతంలో ఎన్నో ట్రేడ్ యూనియన్స్ ఉన్నాగాని ఏ ఒక్క యూనియన్ ద్వారా కూడా కార్మికులకు న్యాయం జరగలేదని బి ఆర్ ఎస్ ఓబి యూనియన్ ఏర్పడ్డాక కార్మికులకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని ఏప్రిల్ ఫస్ట్ వారంలో మూడు మైండ్ల మేనేజ్మెంట్ను జి ఎం ని గెస్ట్ హౌస్ కి పిలిచి కార్మికులకు పెరగవలసినటువంటి జీతాలపై చర్చలు చేస్తామని ప్రతి కార్మికుడికి ఈ రోజున ఉండే ఖర్చులను బట్టి మెరుగైన జీతాలను ఇప్పిచ్చే విధంగా అందరం కృషి చేస్తామని అంతే కాకుండా కార్మికుల పట్ల పార్టీకి గాని యూనియన్ కు గాను చెడు చేసే ఏ ఒక్కరు నైనా బి ఆర్ ఎస్ పార్టీ ఊరుకోదని వారు ఎంతటి వారైనా గానీ పార్టీ తీసి పక్కకు పెడుతుందని కార్మికులకు స్పష్టం చేశారు కార్మికులకు ఇంతగా న్యాయం చేసే మన ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనదేనని తెలియజేశారు రానున్న రోజుల్లో మళ్లీ ప్రభుత్వం మనదేనని కార్మికులు ఇంకా ఉన్నత స్థాయికి నిలబెట్టాల్సిన బాధ్యత బి ఆర్ ఎస్ పార్టీ , ఓబీ యూనియన్ కే సాధ్యంఅవుతుందని కార్మికులకు తెలియపరిచారు ఈ యొక్క కార్యక్రమానికి పార్టీ నాయకులు యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ‘ఆయుష్మాన్ భారత్‘కు గడువు పొడిగించాలి

## – మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం, మార్చి 29 (మనం న్యూస్) :** దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారికి అందిస్తున్న 'ఆయుష్మాన్ భారత్' హెల్త్ కార్డు పథకానికి ఆన్లైన్ చేసుకోవడానికి గడువు తేదీ ఈ నెల 31 తో ముగుస్తున్నందున, గడువు తేదీని పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకం పట్ల ప్రజలకు అవగాహన లేని కారణంగా అధికారులు కూడా తగు ప్రచారం నిర్వహించని కారణంగా జిల్లాలో 60 శాతం మంది పేదలు తమ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోలేదని అన్నారు. ప్రభూత్వం వెంటనే స్పందించి గడువు పెంచేలా తగు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా లో గల 8.56 మంది తెల్ల రేషన్ కార్డులో పేరు గల వారందరికీ ఆయుష్మాన్ భారత్ ఆన్లైన్లో నమోదు ఆయ్యేలా చూడాలని అన్నారు.

# విద్యార్థులే సమాజానికి చికిత్స చేయాలి

## – పాఠశాల జీవితం తిరిగి రానిది
## – వార్షికోత్సవంలో ఎంపిడివో

**కారేపల్లి, మార్చి 29 (మనం న్యూస్) :** విద్యార్థులే సమాజానికి చికిత్స చేయాలని అందుకోసమే ప్రతి ఒక్కరూ విద్యార్థులకే మంచి మాటలు చెపుతారని వారే రేపటి దేశానికి దశ, దిశ, నిర్దేశించేవారని సింగరేణి మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడివో మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల చేత దండనకు గురికాని విద్యార్థులు రేపు చట్టం ముందు దోషులుగా నిలబడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు దండిస్తుంటే ఆలోచించి సన్మార్గంలో నడవాలన్నారు. పాఠశాల జీవితం తిరిగి రానిదని, పాఠశాల స్థాయిలో చేసే ప్రతి పని ఒక అద్భుతంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు లక్షలాది మందిని దాటుకుని ఉద్యోగం సాధిస్తారన్నారు. సుమారు 70 సంవత్సరాల చరిత్ర కలిగిన పాఠశాలలో చదవటం అదృష్టంగా బావించి పాఠశాలకు సైతం అదే స్థాయిలో పేరుతీసుకుని రావాలన్నారు. పదవతరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి పాఠశాలకు మండలంలోనే అత్యుత్తమ ఉత్తీర్ణత తీసుకుని రావాలన్నారు. వేసవి సెలవుల తరువాత పాఠశాల రూపురేఖలు మారబోతున్నాయని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో వసతుల కల్పనకు నిదులు మంజూరైయ్యాయన్నారు. అనతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈకార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, జడ్పీటిసి వాంకుడోత్ జగన్, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం, ఉపాధ్యాయులు శ్రీదేవి, రవికుమార్, శిరీష, జుబేదా, రామారావు, నాగలక్ష్మి, ఉషాపుష్పలత, లకుపతి, వేణుగోపాలాచారి, సునీత, సరోజిని, శ్రీలక్ష్మి, సుధారాణి, కృష్ణకళ, ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**దమ్మపేట, మార్చి 29 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ముద్దుల గూడెం ముష్టిబండ దమ్మపేట గ్రామాల్లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగినది ఈ కార్యక్రమానికి ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం జెండాని ఆవిష్కరించడం జరిగింది ప్రధాన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు గడ్డిపాటి సత్యం ఎండి వలీ భాష మాట్లాడుతూ తెలుగువారు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఉంటుందని తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో నందమూరి నాగు కర్త ఎర్రప్ప రాయల సూరిబాబు పారుపల్లి భద్రం కొండపల్లి కృష్ణమూర్తి చందా సుబ్బారావు భోగి సత్యం నాయుడు సుబ్బారావు ఎలమాటి బాబ్జి ఎస్ కే మౌలాలి చెవ్వ వెంకట్ అల్లాడ అప్పారావు చిన్ని కిషోర్ పైడి ప్రసాదు వార్డ్ మెంబర్ ఊకే కుమారి కోనయ్య తెల్లం రామారావు దారి పోయిన బాబు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ సాహితీకి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చేయూత



**ఖమ్మం, మార్చి 29 (మనం న్యూస్) :** ఖమ్మం పట్టణానికి చెందిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ వేముల సాహితీకి డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించింది. ఈ రోజు ఖమ్మం పోలీస్ కమీషనరట్ లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్చంద్రబోస్ సమక్షంలో డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల రామకృష్ణ సాహితీ తల్లిదండ్రులు వేముల రంగారావు దంపతులకు ఒక లక్షరూపాయల చెక్ ను అందించారు. భారతదేశ కీర్తినీ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లగల ఎందరో ప్రతిభ కలిగిన క్రీడాకారులు పేదరికం కారణంగా అక్కడే ఆగిపోతున్నారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ లాంటి సంస్థలు కొద్దిగా ప్రోత్సాహాన్ని అందిస్తేచాలు ఒక కరణం మల్లేశ్వరిలా భారతదేశ కీర్తి పతాకాన్నీ ఒలంపిక్స్ లో ఎగరవేయగల సత్తా ఉన్న క్రీడాకారులు మనలో ఉన్నారని, అలాంటి కోవకు చెందిన ఖమ్మానికి చెందిన వేముల సాహితీ (డాటర్ ఆఫ్ వేముల రామారావు) వెయిట్ లిఫ్టింగ్ లో సత్తా చాటు తున్నదని సాహితిని అభినందించారు. సాహితీ ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో అనేక పతకాలను, ఆరు నేషనల్ మెడల్స్ సాధించి జిల్లా పేరుని జాతీయస్థాయిలో నిలబెట్టిందని తనకు ఆసక్తి, సత్తా ఉన్నా.. కుటుంబ ఆర్థిక పేదరికం వల్ల తన టాలెంట్ కు తగ్గ ముందడుగు వేయలేక ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సాయం కోరింది. పాటియాలలో నెలకు 30 వేల రూపాయలు చెల్లిస్తూ ప్రత్యేక శిక్షణ తీసుకొంటుంది. ఈ మొత్తం కోసమే వారి కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. దానికి అదనంగా ఇంకొంత ఆర్థిక సాయం అవసరం అని ఒక మూడునెలల శిక్షణ కోసం సుమారుగా ఒక లక్ష రూపాయల సాయం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నట్లు అధ్యక్షుడు బోనాల రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల సాహితీ తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# నిర్మాణరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**కారేపల్లి, మార్చి 29 (మనం న్యూస్) :** నిర్మాణరంగంలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి అనురాధా అన్నారు. బుధవారం కారేపల్లిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు సురేష్ అధ్యతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసభకు ముఖ్యఅతిధిగా హాజరైన అనురాధా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికరంగంలో పనిచేస్తున్న వారిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించినా ఉద్యోగాలు లభించక ఈరంగంలో పనిచేస్తున్నారన్నారు. నిర్మాణ రంగంపై ఆధారపడిన వారందరికి డబుల్బెడ్రూం ఇళ్ళు, ఫించన్, రక్షణ, నష్టపరిహారం, పెన్షన్ ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ఏళ్ళ తరబడి మాటలకే పరిమితమౌతుందని, ఆచరణలో పెట్టాలన్నారు. ఏప్రిల్ 2, 3 వతేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియూ నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భవననిర్మాణ కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు, యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎన్ సురేష్, కోశాధికారి ఎల్ క్రాంతి, రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్, కుమార్, ప్రసాద్, సత్తి, శ్రీకాంత్, రమేష్, శ్రీను, అబ్దుల్లా, ఉపేందర్, చారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

## – పార్టీ అండగా ఉంటుందని భరోసా



**ఏన్కూరు, మార్చి 29 (మనం న్యూస్):**
మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామానికి చెందిన లకావత్ రవి అనే యువకుడు సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకొన్న వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి సానుభూతి తెలియజేసి, మృతుడి చిత్ర పటానికి పూలవూల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, రైతు సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, స్థానిక సర్పంచ్ భూక్య శివ నాయక్, సర్పంచులు భూక్య కాంతి బాలాజీ, గుగులోత్ ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు భూక్య రావూ, రాచబంటి వీరభద్రం, కడియాల సుధాకర్, యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ, మైనారిటీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, సిపిఎం మండల నాయకులు బాణోత్ బాలాజి నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భూక్యా వినోద్ కుమార్, గుగులోత్ ఈశ్వర్ నాయక్, సీతారాములు, వినోద్, లాకావత్ నాగేశ్వరరావు, వెనిగండ్ల శ్రీహరి రావు, బాణోత్ పంతులు, రాంబాబు, హరి, రాంజీ, దేవసహాయం, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మార్కోడు ఉన్నత పాఠశాలలో ఫేర్ వేల్ డే వేడుకలు



**ఆళ్లపల్లి, మార్చి 29 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని మర్కోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నే శ్వరరావు అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పార్టీ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వేమురి రాంబాబు విచ్చేశారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిన్నే శ్వరరావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వేమూరి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరాలని, మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని సమాజంలో మంచి పేరు ప్రాముఖ్యతలు సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు, తొలుత 10వ తరగతి 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యం ప్రదర్శనలు నిర్వహించి ఒకరికి ఒకరు వీడ్కోలు తెలుపుకున్నారు, అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులు పెన్నులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగు, రాందాస్, జ్యోతిబాస్, నరేష్, సిఆర్పి సునీత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ



**ఖమ్మం రూరల్, మార్చి 29 (మనం న్యూస్) :**
ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామంలో హైస్కూల్ నందు 100 మంది విద్యార్థులకు తేజవత్ పంతులు నాయక్ ఫైనల్ పరీక్షలకు ఉపయోగపడే పరీక్ష ఫ్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు. హైస్కూల్ నందు విద్య బోధన విధుల్లో ఉండగా బ్రెయిన్ స్ట్రోక్ తో ఉపాధ్యాయుడు రామకృష్ణ మరణించగా వారి కుటుంబానికి మాజీ మార్కెట్ చైర్మన్ కమిటీ మద్ది మల్లారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ మద్దెల సుందర్రావు స్కూల్ ప్రధానోపాధ్యాయులు నందులాల్ ఇంచార్జ్ శైలజ పి టి నాగప్రసాద్ స్కూల్ టీచర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీధికుక్కల దాడిలో వృద్ధురాలికి గాయాలు



**కారేపల్లి రూరల్, మార్చి 29 (మనం న్యూస్) :**
వీధికుక్కల దాడిలో వృద్ధురాలికి గాయాలైన సంఘటన బుధవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో చోటుచేసకుంది. దీనికి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం విశ్వనాథపల్లికి చెందిన చిప్పలపల్లి నారమ్మ రోజువారి పనుల నిమిత్తం రోడ్డుపైకి వచ్చింది. ఈక్రమంలో వీధికుక్కలు ఒక్కసారి దాడి చేసి గాయాలు చేశాయి. గమనించిన స్థానికులు నారమ్మను హుటాహుటిన వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించారు.

# త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి సంబరాలు




**ఖమ్మం, మార్చి 29 (మనం న్యూస్) :**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు శ్రీరామనవమి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో పండుగలు నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి వాటిని పాటిస్తారని ఆకాంక్షించారు. శ్రీరాముడు మూర్తి విభవించిన ధర్మం అని ఆయన జీవనం మనందరికీ అనుసరణీయమని చెప్పారు. సీతాదేవి లాంటి సాత్వియమని శ్రీరాముని వంటి దైవం మరొకరు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు శ్రీరాముడు సీతాదేవి అలంకరణలో అందరినీ అలరించారు. కార్యక్రమంలో పాఠశాల బోధన బోధ నేతల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు అందరికీ పానకం వడపప్పు పులిహోర మొదలైన ప్రసాదాల వితరణ జరిగింది.

# బాస్కర్ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు భరోసా



**కారేపల్లి రూరల్, మార్చి 29 (మనం న్యూస్) :** మండల పరిధిలోని వెంకట్యాతండా గ్రామానికి చెందిన బాస్కర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. బుధవారం గ్రామంలో జరిగిన దశదిన కర్మలకు బాస్కర్ కుటుంబానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులు అండగా నిలిచి బియ్యం, కూరగాయలు ఇతర సామాగ్రి వితరణగా అందచేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీరా వీరన్న, ఎంపిటిసి భూక్యా సోనీజామ్లా నాయక్, బాణోత్ సురేందర్, సోసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, బాణోత్ బాస్కర్, వార్డు సభ్యులు బాణోత్ బాలునాయక్, జర్పుల జగన్, వాంకుడోత్ అఖిల్, ఆంగోత్ కుమార్, బాణోత్ చంటి, బాణోత్ ప్రేమ్‌కుమార్, ఇస్లావత్ మోహన్, గుగులోత మంగ్తులు సహాయం చేశారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా నిరసన దీక్ష

**ఖమ్మం, మార్చి 29 (మనం న్యూస్) :** జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా జిల్లా మైనారిటీ మరియు నగర మైనారిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన ధీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్,నగర సేవాదళ్ అధ్యక్షులు ఎస్డి గౌస్,నగర ఎస్సీ సెల్ నాయకులు కాళింగ కనకరాజు,జహీర్ అలీ,ముజాహిద్దీన్,అబ్దుల్ అహద్,ఇబ్రహీం,రియాజ్,పాషా తలారి నాగభూషణం తదితరనాయకులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం మున్సిపాలిటీలో 'స్వచ్ఛత మార్షల్ మార్చ్'

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (మనం ప్రతినిధి) :**
తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛత మార్షల్ మార్చ్'ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశానుసారం స్వచ్ఛతోత్సవ్-2023 , 'ఉమెన్ లీడ్ శానిటేషన్' కార్యక్రమాన్ని బుధవారం కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , మున్సిపల్ కమీషనర్ రఘు వార్డులలో విడివిడిగా రాలీ ప్రారంభించారు. 36 వార్డుల మహిళలు రైల్వే స్టేషన్ దగర ఒక్కటిగా కలిసి కాపు సీతాలక్ష్మి పుర మహిళలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపించి రైల్వే స్టేషన్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 35వార్డు కౌన్సిలర్ రుక్మంగదర్ బండారి, 21వ వార్డు కౌన్సిలర్ మాదా సత్యవతి, 17వార్డు కౌన్సిలర్ గుమ్మడెల్లి కల్యాణి దుర్గ, 24వ వార్డ్ కౌన్సిలర్ బలిశెట్టి సత్యభామ ,16వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి,11 వార్డు కౌన్సిలర్ బుక్యా శ్రీనివాస్,మెప్మా డిఎంసి రాజేష్, టిఎంసిలు నాగయ్య, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు అశోక్, వీరభద్ర చారి, సి ఓలు సరిత, శాంతన బాబు, మౌలల్,రిసోర్స్ పర్సన్, శానిటరీ జవాన్లు ,మహిళా పారిశ్యు ధ కార్మికులు మరియు మహిళలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనానికి విజయవంతానికి సమావేశాలు



**కారేపల్లి రూరల్, మార్చి 29 (మనం న్యూస్) :**
మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో ఏప్రిల్ 3వ తేదీన జరిగే ఆత్మీయ సమేళనాన్ని విజయవంతం చేసుందకు మండల పార్టీ నాయకులు ఆయా గ్రామాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని గిద్దవారిగూడెం, వెంకటియా తండా గ్రామాలలో కార్యకర్తల సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక కార్యకర్తలకు మండల పార్టీ నాయకత్వంలో దిశ నిర్దేశనం చేశారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ గ్రామాగ్రామాన పార్టీ శ్రేణులు విస్తృంగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలోకి తీసుకుని వెళ్ళి ప్రజలకు తెలంగాణ రాష్ట్రానికి, వైరా నియోజకవర్గానికి బిఆర్ఎస్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలిరావాలన్నారు.

## బాలింతలకు, గర్భిణీలకు చిరుధాన్యాలు మేలు



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 29 (మనం న్యూస్) :** మండల పరిధిలో మర్రిగూడెం గ్రామపంచాయతీలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు, గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం స్థానిక సర్పంచ్ వి గోపాల్ రావు అధ్యక్షతన ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణీలకు బాలింతలకు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత రాకుండా వారికి ఆరోగ్యంగా ఎంతో మేలు జరుగుతుందని, పోషణ పక్వాడ కార్యక్రమం రాష్ట్రమంతా ఎంతో ప్రతిష్టాత్మకంగా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గుతుందని, బాలింతలకు ఆరోగ్యం మేలు కోసం అవగాహన కల్పించి, వారిని చిరుధాన్యాలు తీసుకునే విధంగా తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ తన్మయి, హెచ్ ఎస్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం లక్ష్మి, ఏటిడబ్ల్యూటిఎస్ రమాదేవి, నర్సమ్మ, రాధ, కుమారి, ఆయాలు రాజమ్మ, పంచాయతీ సిబ్బంది గౌతమి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షునిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండించిన బిజెపి

**మధిర, మార్చి 29 (మనం న్యూస్):** బోనకల్లు పర్యటన సందర్భంగా వెళ్లినటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పై నయీమ్ గ్యాంగ్ పేరుతో దాడికి పాల్పడిన ఘటన భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.సోషల్ మీడియా లలో మహిళలపై అసభ్యకరమైన పోస్టు లు పెడుతు అవమానిస్తూ,కించపర్చే విధంగా చేర్యాలకు పాటుపడుతున్న గ్యాంగ్ లపై పోలీస్ వారు చెర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నది. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారి పైన దాడి కి యత్నించిన నయీమ్ గ్యాంగ్ దృచ్చెర్యలను, కొంత కాలంగా బోనకల్లు మండల కేంద్రంలో నయీమ్ గ్యాంగ్ పేరుతొ అనేక అక్రమాలు కు పాల్పడిన సంఘటనలు ప్రజలకు తెలిసినదే. ఇటువంటి గ్యాంగ్ లను పోలీస్ శాఖ తగు చెర్యలు చేపట్టి అణిచివేయ్యాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కు పోలీస్ సెక్యూటీ కల్పించాలని కోరుతున్నాము. మత విద్వేషాలు రెచ్చకొట్టే గ్యాంగ్ ల పై వెంటనే పోలీస్ వారు కఠినమైన చెర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా సీనియర్ నాయకులు సోమేశ్వరావు, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణకర్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కాసిన నాగభూషణం, మైనారిటీ మోర్చా నాయకులు ఎస్కే జానీ,పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మాషాల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియనాయక్

**ఇల్లందు, మార్చి 29 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ ప్రజల నుంచి జగదాంబ సెంటర్లో బుధవారం మున్సిపల్ శాఖలోని మెప్మా సిబ్బంది సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్ నందు మెప్మా సిబ్బంది సహకారంతో నిర్వహించిన స్వచ్ఛ మాషాల్ మార్చ్ కార్యక్రమం ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్. స్వచ్ఛత మహోత్సవాల భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జగదాంబ సెంటర్ నుండి స్కూల్ విద్యార్థినిలతో పట్టణ పరిధిలోని మహిళలు ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీకి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మున్సిపల్ పరిధిలోని మహిళలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా ఇల్లందు మున్సిపాలిటీకి దేశస్థాయిలో 18 ర్యాంకు వచ్చిందని మున్ముందు దేశ స్థాయిలో అగ్రగామిగా నిలబడేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం స్వచ్ఛత మహోత్సవ




కార్యక్రమం భాగంగా స్వచ్ఛ మార్షల్ మార్చ్ జగదాంబ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్ అంకు షావలి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కటకం పద్మావతి , సయ్యద్ ఆజం , బారాస పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు , పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి , ఇల్లందు మున్సిపాలిటీ ఏఈ శంకర్ . ఆర్ ఐ శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ , సుధీర్ మెప్మా సిబ్బంది యశోద, నాగమణి, సుశీల.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి దృష్ట్యా భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**– వాహన దారులకు సూచన – మొట్టమొదటి సారిగా క్యూఆర్ కోడ్ అమలు**

**– జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 (మనం ప్రతినిధి) :** శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా నేడు, రేపు భద్రాచలం విచ్చేయు భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలు, గూడ్స్ వాహనాలు మరియు ఇతర పెద్ద వాహనాలను పట్టణంలో రాకుండా నిషేధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఒక ప్రకటనలో తెలియజేసారు. భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరమైతే తప్ప పట్టణంలో రాకుండా పోలీసువారి ఆంక్షలను గమనిచవలసినదిగా కోరారు. కళ్యాణం,పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాల సందర్భంగా మిథిలా స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున ఈ విధమైన నిబంధనలు పాటించాలని వాహనదారులకు




సూచించారు. ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 'క్యూఆర్' కోడ్ ను మరియు ఆన్లైన్ లింకు (హెచ్‌టీటీపీఎస్ : // భద్రచాలం. ఎన్ఈటీఎల్ఐఎఫ్ఐ) ను రూపొందించడం జరిగిందని తెలియజేసారు. కావునా ఈ మూడు రోజులపాటు భద్రాచలం పట్టణానికి విచ్చేసే భక్తులు,వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పరిహారం కోసం రైతులు ఎదురుచూపు...

**– కొన్ని గ్రామాలలో మొదలు కాని పంట నష్ట సర్వే..**

**– కొన్ని మొక్కజొన్న కర్రలు నిలబడి ఉన్నా కోత విధింపు...**

**– ఇదేమి సర్వే అని రైతులు దిగాలు..**

**– కూలీల ఖర్చులకు కూడా సరిపోని పరిహారమని విచారం..**



**కొణిజర్ల, మార్చి 29 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో అకాల వర్షం కురిసిన కారణంగా పలు పంటలైన మొక్కజొన్న, మిరప, పెసర, జొన్న, వరి తదితర పంటలు లక్షల ఎకరాలలో విస్తారంగా దెబ్బతిని రైతులకు కునుకు రాని ఆవేదనను మిగిల్చింది. రైతుల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి సారించి, స్వయంగా ముఖ్యమంత్రి పంట నష్టాన్ని ఖమ్మం జిల్లా కు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిసీలించి వక్కో ఎకరానికి పదివేలు పరిహారం ప్రకటించడంతో రైతులు కొంత మేలు జరుగుతుందని ఆశలు చిగురించినవి.నష్ట పరిహారం నిర్ధారించడానికి సంబంధిత వ్యసాయ అధికారులు సంబంధిత గ్రామాలలో రైతుల పంట పొలానికి వెళ్లి సర్వే చేస్తూ ఎదో వక మూలన నిలబడి ఉన్న పంటను కూడా చూసి నష్ట నిర్ధారణలో కోతలు విడిస్తూ, కొందరికి పట్టాదారు పాసుపుస్తకాలు లేనివారికి పరిహారం వస్తుందో లేదో అని సందేహం ఉండడంతో పలువురు రైతులు ఆవేదన చెందుతూ రైతులకు కింద పడ్డ పంట కోతకు ఎకరానికి కనీసం పదివేలు కూలీల ఖర్చు వస్తుందడంతో ప్రభుత్వం నుండి వచ్చే పదివేల పరిహారం కాస్త కూలీలకు మాత్రమేసరిపోతుందని, దానిలోనే అధికారులు కోత విదిస్తే రైతుల మొర ఎవరికి కనబడుతుందని విచారం చెందుతూ ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు మానవతా దృకృధంతో రైతుల గోడు ఆలకించి నష్ట పోయిన రైతులందరి పంటలను సత్వరమే సర్వే చేసి ఆదుకోవాలని పలువురు, రైతులు, ప్రజాస్వామిక వాదులు, రైతుసంగం నాయకులు, ప్రజాస్వామ్య పార్టీల నాయకులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం దగా...




- విభజన చట్టం హామీపై మళ్ళీ మాట మార్చిన కేంద్రం
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేమన్న కేంద్ర మంత్రి
- ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సంగతేమిటో తేల్చాల్సిందే
- కేంద్రం తీరుపై నామ నాగేశ్వరరావు మండిపాటు
- రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చేంత వరకూ పోరాడుతూనే ఉంటాం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

**ఖమ్మం, మార్చి 29 (మనం బ్యూరో)** : కేంద్ర ప్రభుత్వం తెలంగాణాను అడ్డంగా మోసం చేసింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయాన్ని అటకెక్కించి, దగా చేసింది. తెలంగాణాకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమని కేంద్రం మళ్ళీ బుధవారం స్పష్టం చేయడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రం పునిర్వభజన చట్టాన్ని సైతం తుంగలో తొక్కి చెప్పిన మాటే పదే పదే చెప్పి తొండి మాటలు చెబుతుండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనేది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం చెప్పడం పట్ల నామ నాగేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీ నామ ఈ విషయమై లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా, కేంద్రం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది. తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖరా ఖండిగా తేల్చి చెప్పడం ఏమిటని నామ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంలో విభజన హామీ ప్రస్తావనే లేదన్నారు. ఈ విషయమై పదే పదే పార్లమెంట్లో కేంద్రాన్ని ఎన్నిసార్లు నిలదీసినా నిసిగ్గుగా చెప్పిన సమాధానమే మళ్ళీ మళ్లీ చెబుతూ వస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కేంద్రంపై పలు రకాలుగా ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 అనుసరించి, తెలంగాణాకు కేంద్ర ప్రభుత్వం ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి,నేడు మాట మార్చడం పట్ల నామ తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. కేంద్రం తెలంగాణ పట్ల మొండి వైఖరితో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, అందుభాగంగానే రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి తిలోదకాలు ఇచ్చి, పునర్విభజన చట్టానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం స్పష్టమైన హామి ఇచ్చిందని, అయితే అప్పటి నుంచి ఇప్పటికీ కేంద్రంలో ఎటువంటి కదలిక, చలనం లేదని తెలిపారు.తాజాగా మళ్ళీ లోక్ సభలో ఈ అంశాన్ని ప్రస్తావించగా గతంలో చెప్పిన సమాధానమే మళ్లీ చెప్పారని తెలిపారు. కేంద్రం కక్షసాధింపులో భాగంగానే విభజన చట్టంలో పేర్కొన్న చాలా హామిలకు తిలోదకాలు ఇస్తూ వస్తుందన్నారు. ఖాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇలా అనేక హామీలను విస్మరించిందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఐటీఐఆర్ ప్రాజెక్టును కూడా కేంద్రం రద్దు చేసిందన్నారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిరాకరించడంతో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది నిరుద్యోగ యువత పొట్ట కొట్టేలా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్న కేంద్రం తెలంగాణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తెలంగాణ పట్ల పక్షపాతం చూపిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రం కుట్రపూరిత విధానాలను తెలంగాణ ప్రజలు తప్పకుండా తిప్పికొడతారని అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేంత వరకు కేంద్రంపై అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉంటామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.




## శీలం పుల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో గ్లోబల్ అవేర్నేస్ కార్యక్రమం

**మధిర, మార్చి 29 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని శీలం పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం నాడు గ్లోబల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమెరికాలోని డల్లాస్ నుండి ప్రముఖ మోటివేటర్ వెన్నపూస శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే లక్ష్యాలని ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తే విజయం మీ సొంతం అవుతుందని తెలియజేశారు.అనంతరం కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి చేతుల మీదుగా వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టిఎఫ్ నాయకులు కోటిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్టేషన్ బస్తీలో పూర్తయిన సింగరేణి, రెవెన్యూ వారి ఉమ్మడి సర్వే



**ఇల్లందు, మార్చి 29 (మనం న్యూస్)** : ఇల్లందు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో జె కే ఫై ఓ సి పనులు నిర్వహిస్తున్నందున ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా నూతన ఓసికి అతి చెరువులో ఉన్న స్టేషన్ బస్తీలో బుధవారం బస్తి లోని 537 సర్వేనెంబర్ నందు గల సింగరేణి లీజు భూమిని సింగరేణి సర్వే అధికారులు. సర్వే చేసి రెవెన్యూ వారికి అప్పగించుటకు హద్దులను గుర్తించారు. ఈ క్రమంలో సింగరేణికి సంబంధించిన 537 సర్వేనెంబర్ లో గల స్టేషన్ బస్తీలో గత వందేళ్లుగా నిర్మించుకున్న గృహాలకు జీవో నెంబర్ 76 ద్వారా క్రమబద్ధీకరణ మార్గం ఏర్పడి సుమారు 300 గృహాలకు పట్టాలు రాబోతున్నాయి.ఈ సందర్భంగా స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి మాట్లాడుతూ స్టేషన్ బస్తీ వాసుల ఎన్నో ఏళ్ల ఆకాంక్షకు సహకరించిన శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ కి,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వి కి,ఇల్లందు తాఉఊఉసిల్దార్ కృష్ణవేణి కి,సింగరేణి ఏరియా జి.ఎం శాలెంరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వే ఆఫీసర్ వినయ్ ,సింగరేణి సర్వే ఆఫీసర్మంగీలాల్.ఈశ్వర్,వీర్లశీను,వీరన్న,ప్రకాష్,శివ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీరాముడి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి



- ఆరోగ్యం, సిరి సంపదలు అందించాలి.
- ధర్మ బద్ధ , ఆదర్శ జీవనానికి శ్రీరాముడి పాలన నిలువెత్తు నిదర్శనం
- శ్రీరాముడి స్ఫూర్తితో కేసీఆర్ సంక్షేమ పాలన
- కేసీఆర్‌కు అండగా నిలవాలి
- ప్రజలందరికీ ఎంపీ నామ నాగేశ్వరరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**ఖమ్మం, మార్చి 29 (మనం బ్యూరో)** : శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో సహా తెలంగాణ, దేశ ప్రజలందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో శుభప్రదమైన శ్రీరాముని జన్మదినం ప్రజలందరికీ ఎంతో ఆనందదాయకమన్నారు. సీతారాముల దీవెనలు, కరుణా కటాక్షాలు, అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు . అందరికీ సుఖ, సంతోషాలు, మంచి ఆరోగ్యాన్ని, సిరి సంపదలను అందించాలని శ్రీరామచంద్రుడిని వేడుకున్నట్లు నామ తెలిపారు. సీతారాముల కల్యాణం చూసి, తరించిన వారికి జన్మ సార్ధకం కావడంతో పాటు ముక్తి కలిగి, సర్వ దోషాలు తొలగి, సర్వ శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. శ్రీరాముని జీవితం ధర్మ బద్ధ, ఆదర్శమైన జీవనానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒకే మాట, ఒకే బాట, ఒకే భార్య, మాట తప్పని వైనం, మడమ తిప్పని శౌర్యం శ్రీరాముడి సొంతమన్నారు. మనిషి ఎలా బతకాలో, ప్రజల కష్ట సుఖాల్లో ఎలా మమేకం కావాలి.. సుభిక్ష రాజ్యపాలన ఎలా ఉండాలో శ్రీరాముడు తన పాలన ద్వారా ఈ జగతికి తెలియజేశారని అన్నారు. శ్రీ రాముడుని స్మరించడమే కాదు.. వారి ఆదర్శ జీవన విధానాన్ని కూడా పాటించాలన్నారు. శ్రీరామ స్మరణ మానవులకు మిక్కిలి జ్ఞానాన్ని, జన్మ రాహిత్యాన్ని కలిగిస్తుందన్నారు. ఈ శ్రీరామ నవమి కరోనా కష్టాల నుంచి, ఆర్థిక ఇబ్బందుల నుంచి ప్రజల్ని గట్టెక్కించాలని శ్రీరాముడిని ప్రార్థించానని తెలిపారు. అభిజిత్ ముహూర్తంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీరామ దివ్యక్షేత్రంలో అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య ఎంతో ఘనంగా ...వైభవోపేతంగా జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవాన్నినయ నానందంగా కన్నులారా తిలకించి, పులకించేందుకు దేశ నలుమూలల నుంచి భద్రగిరికి చేరుకున్న లక్షలాది మంది భక్తులందరికీ శుభాబీనందనలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. శ్రీరామఘట్టం అద్భుత చారిత్రక చరితమని అన్నారు. తండ్రి మాట కోసం శ్రీరాముడు 14 ఏళ్లు వనవాసం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి, ఉవ్వెతున ఉప్పెనలా ఉద్యమించి, తెలంగాణ ప్రజలందరినీ సమీకరించి, సమైఖ్యపరిచి, తెలంగాణాను సాధించి, శ్రీరామ రాజ్యపాలన స్ఫూర్తితో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్షగా నిలిచారని అన్నారు. శ్రీరాముడి కాలంలోనూ వర్షాలు బాగా కురవడం వల్ల పంటలు బాగా పండి, రాజ్యం ఎంతో సుభిక్షంగా ఉండేదంట.. అలాగే కేసీఆర్ పాలనలో అద్భుతమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో,కుండపోత వర్షాలతో , లారీల్లో సరిపోని పంటల కుప్పలతో తెలంగాణా ఎంతో సుభిక్షంగా, సస్య శ్యామలంగా ఉందంటే ఆ క్రెడిట్ అంతా కేసీఆర్ గారిదేనని అన్నారు. రావణాసూరుడు లాంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణాపై కక్ష గట్టి ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పైసా ఇవ్వకపోయిన కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర నిధులతో ముందుకు దూసుకుపోతూ, దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. మనమంతా కేసీఆర్ కు కొండంత అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# వైరా ఎమ్మెల్యే రాములునాయక్‌కు కృతజ్ఞతలు..

## – వినతి చేసిన వెంటనే స్పందించి నిధులు మంజూరు కి హామీ..

**వైరా, మార్చి 29 (మనం న్యూస్)** : ప్రజలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన వెంటనే సత్వరమే స్పందించి వార్డు అభివృద్ధికి నిధులు మంజూరి కి హామీ ఇచ్చిన వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ కి ఎనిమిదో వార్డు కు చెందిన



పలువురు ప్రజలు బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిదో వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ కి వార్డుకు చెందిన ప్రజలు పెద్దలు బుధవారం వినతి పత్రం అందజేశారు వైరా లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వార్డులో సిసి రోడ్లు డ్రైన్లు నిర్మాణం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు దీంతో సతత్వమే స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కెసిఆర్ పాటుపడుతున్నారని, దళితులు, గిరిజనులు, బీసీ వర్గాలు నివసించే వార్డుల్లో అదనంగానే నిధులు మంజూరు చేస్తామని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు , పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి , మోట పోతుల సురేష్ , బిబా , పనితీ సురేష్ నాగేశ్వరావు , వల్లపు రాము ఎనిమిదో వార్డు పార్టీ ఇన్చార్జి పట్టణ నాయకులు నందిగామ మనోహర్ వార్డు ప్రజలు పెద్దలు తెలంగాణ ఉద్యమకారుడు పూర్ణ కంటి రామారావు, సంసోను , విసనపల్లి సుదర్శన్ , పూర్ణ కంటి తిరుపతిరావు , తేల పుట్ట వెంకటేశ్వర్లు , వీరభద్రం , తోటపల్లి కృష్ణ , కన్నెగంటి వెంకటేశ్వర్లు , తోటపల్లి కుటుంబరావు , బుడుగు శ్రీను, మోహినిద్దీన్ , మల్లేశం , టేల్లూరి ప్రసాద్ , నంద్రు పద్మారావు , గోవర్ధన్ , ఫిలిప్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

## – ఎన్టీఆర్ విగ్రహ విగ్రహం ఆవిష్కరణ

**మధిర, మార్చి 29 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు. 41వసంతాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ ఆఫీసులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జండా ఎగరవేశారు, అలాగే ఎన్టీఆర్ సర్కిల్ ,అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, అంబేత్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విజయవాడ రోడ్డు ఎస్సీ కాలనీ లో చేకూరి బాబురావు స్థలంలో, చెరుకూరి కృష్ణారావు హార్దిక సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కేంద్రం ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదు ప్రధానం చేయాలి. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదు ప్రధాన ప్రదానం చేయాలని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండలం, చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, మార్నిడి పుల్లారావు, చెరుకూరి కృష్ణారావు, వేమూరి సునీల్,మాదల నరసింహారావు, కౌన్సిలర్స వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగ సులోచన, పగిడిపల్లి విజయమ్మ, కాశి రావు, చావా శ్రీనివాసరావు ,రామకోటి , కొండ, మేడ వెంకటేశ్వరావు, జమ్మల కోటేశ్వరావు, వాసిరెడ్డి ప్రకాష్ రావు, చావా శివాజీ వాసిరెడ్డి నాగేశ్వరరావు, పాశం రామనాథం, మైనీడి జగన్మోహన్రావు, పోతినేని వరమ్మ, వట్టి కొండ నాగేశ్వరరావు,గద్దల ప్రకాష్ రావు, జటార్ ముసలి, ఎడవల్లి నాగభూషణం, గట్టి గుండె జయరాజు, చేకూరి రవి, చేకూరి బాబురావు, గడ్డం మల్లికార్జున్, కనకారావు , చిరపంగి ఆశీర్వాదం, చెన్నం శ్రీ స్వామి, గద్దల ఏసోబు, నాగులవంచ శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఈశ్వరరావు, గూడెల్లి నాగయ్య, గిరిశాల ఆనందరావు,బెజ్జం రాయప్ప, మరియు అనుబంధ సంఘాల నాయకులు టిడిపి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.













# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

## – రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ప్రకారం అన్ని విభాగాల్లో పర్మినెంట్ చేయాలి
## – కాంట్రాక్టు,అసంఘటిత కార్మికులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి
## – ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జి. అనురాధ డిమాండ్..

**ఇల్లందు, మార్చి 29 (మనం న్యూస్)** : ఇల్లందులో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన కాంట్రాక్టు. భవన .నిర్మాణ కార్మికుల మీటింగ్లో ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జి అనురాధ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వ రంగసంస్థ అయిన సింగరేణియాజమాన్యం సుప్రీంకోర్టు. తీర్పునుఉల్లంఘిస్తోందని,సమానవేతనాలు,రక్షణసౌకర్యం,బోనసు , సంక్షేమం,సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీప్రకారం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు ఐఎఫ్టియు.అనురాధ డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్టు కార్మికులు జరిపిన 18 రోజుల సమ్మెచేస్తే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంమొండివైఖరినిఅనుసరించొొదని,కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికులకు ద్రోహం చేశాయని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.అనురాధ పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ప్రకారం సింగరేణిలో పనిచేస్తున్న35వేలమందికాంట్రాక్టుకార్మికులను,మున్సిపల్,రెవిన్యూ విద్యా,వైద్య,విద్యుత్ తదితర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న అన్నిరకాల కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఏప్రిల్ 2,3లలో కొత్తగూడెంలో నిర్వహించబడుతున్న ఐఎఫ్ టియు రాష్ట్ర మహాసభల ప్రచారంలో భాగంగా 29న ఇల్లందులో జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల,భవన నిర్మాణ కార్మికుల మీటింగులలో అనురాధ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం 2003లో జెకె సివిల్ కార్మికులు ప్రారంభించిన ఉద్యమంతో ఉద్యోగ భద్రత,జీఓ ప్రకారం వేతనాలు, బోనసు,ఎనిమిది గంటల పని, హాస్పిటల్స్ సౌకర్యం సాధించుకున్నారని ఆమె గుర్తు చేశారు.జైకే సీవీల్ కార్మికుల పోరాట ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు




ఆత్మగౌరవం పెరిగిందని సంఘటితమై హక్కులను సౌకర్యాలను సాధించుకున్నారనిఆమెవివరించారు.యాజమాన్యం ప్రభుత్వాలు అనుసరిస్తున్న కాంట్రాక్టు కార్మిక వ్యతిరేక విధానాలపై కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా పోరాడితే సమస్యలు పరిష్కరించబడతాయని ఆమె విజ్ఞప్తి చేశారు. చిత్తశుద్ధితో ద్రోహులకు వ్యతిరేకంగా ప్రదర్శన పోరాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,పెన్షన్ సౌకర్యం,డబల్ బెడ్ రూమ్, నష్టపరిహారం,రక్షణ తదితర సౌకర్యాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రెండు కార్మిక మహా ప్రదర్శన ఉంటుందని అనంతరం బహిరంగ సభలో ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు,ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ,బెంగాల్ విప్లవ కార్మిక నాయకులు అమితాబ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్లి కృష్ణ,ఎం. శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య,కార్యదర్శి అనురాధ,కోశాధికారి ఎం డి.రాసుద్దిన్ జిల్లా అధ్యక్షులు ఎల్.విశ్వనాథం తదితరులు ప్రసంగిస్తారని ఆమె తెలిపారు. కాంట్రాక్టు కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో కొత్తగూడెం తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వరరావు, కోశాధికారి ఎల్.క్రాంతి,రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్. రావు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పెంచాలని ఆర్థిక శాఖ మంత్రికి గ్రామ దీపికల వినతి

**అశ్వారావుపేట, మార్చి 29 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న వివోఏ, గ్రామ దీపికలు సరిపడా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వేతనాలు పెంచేలా చొరవ తీసుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, కు విఓఏ గ్రామ దీపికలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వివో ఏ గ్రామ దీపికలు మాట్లాడుతూ, తాము చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్ఆర్పి లో, గ్రామ స్థాయిలో 17,606 మంది విఓఏలు గ్రామ సంఘాల సహాయులుగా పనిచేస్తున్నామని, 19 సంవ్చరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి. తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నామని, డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ వేస్తూ, ఎస్ హెచ్ జి లైవ్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాలు ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, మహిళా సంఘాల పనులే కాకుండా



ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏళ్ళు దాటినా విఓఏ గ్రామ దీపికల, బ్రతుకులు ఏమీ మారలేదు అని విఓఏ గ్రామ దీపికలకు, సెర్ప్ నుండి కేవలం మాకు ఇచ్చేది.3,900/– లు గౌరవ వేతనాలు మాత్రమే నని పెరిగిన నిత్యావసర ధరల కారణంగా దేనికి సరిపోక, కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుచున్నాము అని ఆవేదన వ్యక్తం చేసారు. తగిన చర్యలు తీసుకొని, ప్రభుత్వముతో మాట్లాడి విఓఏ గ్రామ దీపికలకు, కనీసం రూ.26000/– గౌరవ వేతనము ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విఓఏలు జయలక్ష్మి, షాహినా, వెంకటమహాలక్ష్మి, రేవతి, కృష్ణ కుమారి, అనసూర్య, రజియా, తదితర వివో ఏ పాల్గొన్నారు.

# టీకా నిల్వ కేంద్రాన్ని పరిశీలించిన డివిఎల్ఎం

**ఏన్కూరు, మార్చి 29 (మనం న్యూస్):** స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీకా శీతలీకరణ కేంద్రాన్ని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్.వి. రమణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాక్సిన్ల ఉష్ణోగ్రత, వివిఎం, ఓపెన్ వయల్ పాలసీ, రికార్డులను పరిశీలించి ఫార్మసిస్ట్ కు తగు సూచనలు చేశారు. అనంతరం పిహెచ్సిలో నిర్వహించిన వ్యాక్సినేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు టీకాలే



ఆరోగ్యరక్ష అని, అర్హులైన గర్భిణీలు, చిన్నారులను గుర్తించి 12 రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించేందుకు గాను 11 రకాల టీకాలు వేస్తున్నట్లు తెలియజేశారు. నూరు శాతం లక్ష్యసాధన దిశగా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాములు, సిహెచ్ఓ శివరాజు, ఫార్మసిస్ట్ అర్జున్, ఎన్ సిసిఎం సతీష్, ఏఎన్ఎంలు కమల, శిరోమణి, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓడిఎఫ్ గ్రామంగా వడ్డెకొత్తపల్లి

## – పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత
## – మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ సర్పంచ్ ప్రవీణ్ రావు
## – స్వచ్ఛభారత్ మిషన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

**పెద్దవంగర, మార్చి 29 (మనం న్యూస్) :** బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా వడ్డేకొత్తపల్లిని 100 శాతానికి తీసుకురావడం ఒక అడుగు దూరంలోనే ఉన్నామని సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు, బుధవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామపంచాయతీ నందు స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్2 అవగాహన ముగింపు కార్యక్రమం స్థానిక సర్పంచ్ ప్రవీణ్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ వడ్డేకొత్తపల్లి గ్రామాన్ని వందకు వందశాతం శానిటైజేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు, గ్రామపంచాయతీ సర్పంచ్, సిబ్బంది, కార్యదర్శి, గ్రామ ప్రజల సమన్వయంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకుంటున్నామని, ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామనే విషయంలో గుడ్ గవర్నెన్స్ విభాగంలో కేంద్ర ప్రభుత్వం అందించబోయే దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ 'సతత్వికాస్ పురస్కార్' అవార్డును జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి వచ్చిందని కొనియాడారు, గ్రామంలో మరుగుదొడ్ల విషయంలో ఇంకుడు గుంతల విషయంలో పచ్చదనం పరిశుభ్రతను పాటించే విధంగా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత పరిసరాలను, సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బహిర్గత



మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రతి ఒక్క గ్రామం నిలవాలని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత మన జీవన గమ్యానికి దారి చూపుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని నొక్కి ఒక్కనించారు, మండలంలోని ఉన్నటువంటి గ్రామ పంచాయతీలు అన్నీ కూడా వడ్డేకొత్తపల్లిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు, ఈ సమావేశంలో ప్లాస్టిక్ రహితంగా స్టీల్ వస్తువులు ఆకర్షణగా నిలిచాయి, వీటిని చూపిస్తూ అవగాహన కార్యక్రమం కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సాయిని ఝాన్సీ, ఉపసర్పంచ్ శ్రీనివాస్,ఎంపీఓ సత్యనారాయణ, ఎస్ బిఎం కోఆర్డినేటర్లు రవి, శ్రావణ్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్,జనార్ధన్, రేణుక, కోఆప్షన్ సభ్యులు శేఖరయ్యా సీసీ సుధాకర్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిఏలు కామరతి, నిర్మల, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6న కొత్తగూడలో బేబక్క సంతాప సభ

**కొత్తగూడ, మార్చి 29 (మనం న్యూస్) :** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గవిని ఐలన్న పిలుపు మేరకు బుధవారం రోజున కొత్తగూడలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం వరంగల్ ఏరియా కమిటీ ముద్రించిన కామ్రేడ్ బేబక్క సంతాప సభ కార్యక్రమం సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది యొక్క ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలన్న పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బేబక్క చిన్న వయసు నుంచి విప్లవ ఉద్యమాలలో నడుస్తూ వాళ్ల తల్లి మల్లికాంబ అయిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఉద్యమించిన స్ఫూర్తిని తీసుకొని అనేక ప్రజా ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తల్లి వారసత్వాన్ని 1979 నవంబర్ 7న రివిజనిస్టు గుండాలచే హత్య గావించబడ్డ కామ్రేడ్ పాలుడు కృష్ణన్న త్యాగాన్ని ఎత్తి పట్టి మూడు దశాబ్దాల పాటు అడవి ఉద్యమంలో ఆదివాసుల ఇతర పీడితుల జీవితాల్లో పెనువేసుకొని నడిచింది జీవితకాలం విప్లవకారణంగా ఉద్యమాల పెద్దదిక్కుగా అడవి బిడ్డల ఆత్మబందుగా నిలిచిన బేబక్కకు మరోసారి పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నది ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు యోదురాలు గా ఆమె ప్రదర్శించిన నిబద్ధత పట్టుదల ధైర్యసహసాలను ఉద్యమ కార్యకర్తలు పార్టీ శ్రేణులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి ఆమె ఆశయ సాధన కై నూతన ప్రజాస్వామ్య విప్లవం విజయవంతం కోసం దృఢంగా



నిలబడాలని ప్రతిఘటన పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని పీడిత ప్రజల విముక్తి కోసం కామ్రేడ్ బేబక్క నడిచిన ప్రతిఘటన పోరాట పందాలో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేద్దాం ఏప్రిల్ 6న పాకాల కొత్తగూడా లో జరుగు కామ్రేడ్ బేబక్క సంతాప సభ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బేబక్క సంతాప కార్యక్రమాలను మార్చి 27 నుండి ఏప్రిల్ 10 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు ఈ శ్రీశైలం యాదగిరి యుగంధర్ గట్టి సురేందర్ బుర్కా బుచ్చి రాములు జోగ రణధీర్ గజ్జి లింగన్న మూయబోయిన భద్రక్క ఆగబోయిన నర్సక్క బొమ్మగాని వెంకన్న గజ్జి సోమన్న ఐ ఎఫ్ టి యు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు ఐలబోయిన నరేష్ కల్తి రాజేందర్ జుట్టబోయిన రామచంద్రు జామ్ల కాసర్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, కార్యదర్శి, సిబ్బందిని సన్మానించిన ఎంపిటిసి ఝాన్సీ

**పెద్దవంగర, మార్చి 29 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ 'సతత్ వికాస్ పురస్కార్'అవార్డును గుడ్ గవర్నెన్స్ విభాగంలో వడ్డేకొత్తపల్లి గ్రామ పంచాయతీకి రావడం ఎంతో అభినందనీయమని ఎంపిటిసి సాయిని ఝాన్సీ అన్నారు, బుధవారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామపంచాయతీ నందు స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, పంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి జిల్లాస్థాయిలో సుపరిపాలన విభాగంలో ద్వితీయ స్థానంలో అవార్డును మరియు ప్రశంసా పత్రాన్ని సాధించిన ఘనత



వడ్డెకొత్తపల్లికే దక్కిందని, మండల స్థాయిలో మూడు విభాగాలలో ప్రశంసా పత్రాలను అందుకున్నారు, కాబట్టి సుపరిపాలన అందిస్తున్న గ్రామ సర్పంచ్ కార్యదర్శి సిబ్బందికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎం శ్రీనివాస్, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, దంతాలపల్లి జనార్ధన్, పల్లె రేణుక, కోఆప్షన్ సభ్యులు తంగళ్ళపల్లి శేఖరయ్య, కారోబార్ పరుశురాములు, తురక విజయ్, సుంచు వెంకటయ్య, దంతాలపల్లి మల్లయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## స్వచ్ఛత మాషల్ మార్చ్ అవగాహన ర్యాలీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 29 (మనం న్యూస్) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 స్వచ్ఛతోత్సవ్ ఉమెన్స్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డ్ 2023 కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్




మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త వేరు చేయడం మరియ ప్లాస్టిక్ వాడకం నిషేధం పై నిర్వహించిన (స్వచ్ఛత మాషల్ మార్చ్) అవగాహన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీలో నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ సెంటర్ లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బోనగిరి గోపిరత్నం గంగాధర్ , మెప్మా డీఎంసీ విజయ , మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా సీఎల్ ఆర్పీలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోల సభ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 29 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని 11వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన...మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వారు కూడా ఈ పాఠశాలలోనే చదువుకున్నానని అప్పటి జ్ఞాపకాలను విద్యార్థులతో





పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి అనేది కీలకమని వారి జీవితాల్లో ఇది ఒక మలుపు అని కావున విద్యార్థులు భవిష్యత్ లో తమకు ఇష్టమైన సబ్జెక్టు ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారికి సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని పాఠశాల వారు చైర్మన్ నీ కోరగా వాటిని పరిష్కరించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యాపక బృందం చైర్మన్ని, స్థానిక కౌన్సిలర్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బాలు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజి పైపులైను పనులను పరిశీలించిన పాల్వాయి

**మహబూబాబాద్ టౌన్, మార్చి 29 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద జరుగుతున్న ప్రధాన డ్రైనేజి పైపులైను పనులను మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , బోనగిరి గంగాధర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట బిఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట

- సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానం శంకర్ నాయక్ కేనా ?
- జిల్లా అధ్యక్షురాలు స్థానం దక్కించుకుంటుందా?
- ఈసారైనా ఉద్యమనేతకు స్థానం దక్కుతుందా ?
- సత్యవతీ రాథోడ్ కి బి ఫామ్ అందుతుందా ?






**మహబూబాబాద్ టౌన్, మార్చి 29 (మనం న్యూస్)** : తెలంగాణలో ఏడాదిలో ఎన్నికల రానున్నవేళ మహబూబాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయనున్న, టికెట్ ఆశిస్తున్న నేతలు ఎవరు, మొగ్గు ఎవరి వైపు ఉంది ?పరిశీలనలో మొదటి కోవలో ఉన్న అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్ నాయక్ మహబూబాబాద్ నియోజవర్గం నుంచి రెండుసార్లు గెలిచి మూడోసారి టికెట్ ఆశిస్తున్న వ్యక్తి కాగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి రేసులోకి వచ్చే అవకాశాలు ఉన్న నాయకుడు ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆత్మీయ సమ్మేళనలు నిర్వహిస్తూ బలంగా ఉన్న శంకర నాయక్ నీ కాదని అధిష్ఠనం వేరే వారికి ఇస్తుందా? మంత్రి దయాకర్ అన్నట్లుగా 20 మంది సిట్టింగ్ సీట్లు మారే ఛాన్స్ ఉన్నట్లు అన్న విధంగా శంకర్ నాయక్ సీటుకు కూడా పోటీ గట్టిగా కనిపిస్తుందా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు చివరికి ఎక్కడికి వస్తాయో తెలియదు రెవెన్యూ కు సంబంధించిన అంశాలు భారీగా అవకతవకలు జరిగాయని ప్రజలు చర్చిస్తుండగా మంత్రి అనుచర వర్గాలు సన్నిహితులు మాత్రం మళ్లీ ఆయనే అధికారంలోకి వస్తాడని గట్టిగా విశ్వసిస్తున్నట్లు ప్రజలనుకుంటున్నారు మరి శంకర్ నాయక్ కు బి ఫామ్ అభ్యర్థిత్వం వస్తుందా లేదా??

ఇకపోతే ఈ కోవలోకి వచ్చే మరో వ్యక్తి ప్రస్తుత జిల్లా అధ్యక్షురాలు పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ మాలోత్ కవిత ఈసారి ఎమ్మెల్యేగా నిలబడి తన అదృష్టం పరీక్షించుకోవాలనుకుంటుంది కవిత. మహిళల్లో ఆదరణ ఉండి పార్లమెంట్లో మహిళా గళం వినిపిస్తున్న మాలోత్ కవిత జిల్లా అధ్యక్షురాలుగా ఉండి సీటు కోసం ప్రయత్నిస్తున్నట్లు ఆమె అనుచర వర్గం బాహాటంగా చెప్పుకుంటుంది ఒకవేళ బి ఫాం కనుక పొందితే తనకు ఉన్న ఆదరణతో పాటు తండ్రి బలగం అండగా నిలిచి గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి అయినా ప్రస్తుత సిట్టింగ్ స్థానం శంకర్ నాయక్ ఉండగా సీటు వచ్చే ఛాన్స్ ఎంతవరకు సఫలం అవుతుందో అని కవిత అనుచర వర్గం ఒకింత ఆందోళనగా ఉన్నట్లు సమాచారం ప్రస్తుతానికైతే శంకర్ నాయక్ తో పోలిస్తే ఛాన్స్ ఎంత వరకు ఉంటుందో చెప్పలేమంటున్నారు ప్రజలు.

తెలంగాణ ఉద్యమకారుడు బంజారా బిడ్డ బానోతు రవికుమార్ నాయక్ ఈసారి మహబూబాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు ఉద్యమకారుల సంఘం నాయకులు చెప్పుకుంటున్నారు ఉద్యమ నేపథ్యం ఉన్న రవికుమార్ కి అవకాశం ఇచ్చి ఉద్యమ పార్టీగా అవతరించిన కేసీఆర్ ప్రభుత్వం రవికుమార్ కి అవకాశం ఇచ్చి ఉద్యమ పార్టీగానే నిలిచి ఉంటుందా లేదా మారిన రాజకీయ సమీకరణాలను అనుసరించి బిఆర్ఎస్ గా మారిన పార్టీ ఉద్యమకారులను మరుస్తుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు మొత్తానికి ఉద్యమ పార్టీగా అవతరించిన బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లోకి వెళ్లి ఉద్యమ నేపథ్యం ఉన్న పార్టీ అని పేరును కోల్పోతుందా అని ఉద్యమకారులు నోరెళ్ళ పెడుతున్నారు. రవికుమార్ కి సీటు వస్తుందా మంత్రి దయాకర్ చెప్పిన 20 సిట్టింగ్ ల ఛాన్స్ కోల్పోతున్న జాబితాలో శంకర నాయక్ ఉన్నాడా?? ఒకవేళ ఉన్న రవికుమార్ కి బి ఫామ్ అందుతుందా సీటు అందిన దాన్ని రవికుమార్ న్యాయం చేయగలడా ఉద్యమ కాలంలో ఓ ఊపు ఊపిన రవికుమార్ ను ఎంత మంది గుర్తుంచుకున్నారు అనుకుంటున్నారు సీనియర్ నాయకులు

ఇక ఈ కోవలోకి వచ్చే మరో నేత పేరు సంచలనంగా మారింది ఆమె సత్యవతీ రాథోడ్ ఎంఎల్ సి గా ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యవతి రాథోడ్ కూడా ఈ సారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తుందంటున్నారు బి ఆర్ యస్ సీనియర్ నాయకులు, అనుచరులు, కార్యకర్తలు . బి ఆర్ ఎస్ లో బలమైన నేతగా ఉన్న ఆమె మహబూబాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించడంలో ఆంతర్యం ఏమిటి అటు జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవితతో పాటు ఇటు శంకర్ నాయక్ తో సత్సంబంధాలు ఉన్న సత్యవతీ రాథోడ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేది అనుమానంగా ఉన్నా సీనియర్ మంత్రి అన్న విధంగా అధిష్ఠానం ఆదేశిస్తే ఆమె బి ఫామ్ అభ్యర్థిత్వం కోసం వెనుకాడదు అంటున్నారు సీనియర్ నేతలు.

ఈ నలుగురిలో ఎవరికీ సీటు వస్తుంది బీఫామ్ రానివారు ఎందరు రెబెల్ గా నిలుస్తారు మహబూబాబాద్ ముఖచిత్రం ఎలా ఉండబోతుంది ఈ నాలుగు స్తంభాలాటలో నిలిచేది వరకు గెలిచేది ఎవరు ఎదురు తిరిగేదెవరు మారుతున్న కాల పరిస్థితుల దృష్ట్యా లాభపడేది ఎవరు ? బిఆర్ఎస్ కు పోటీ వచ్చేది ఎవరు ?? ఎమ్మెల్యే శంకర్ నాయక్ మళ్లీ నిలుస్తాడా జిల్లా అధ్యక్షురాలు గెలుస్తుందా బానోతు రవికుమార్ కు భవిష్యత్తు ఉంటుందా సత్యవతి రాథోడ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తుందా ఇవన్నీ తెలియాలంటే ఎన్నికలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ చేపట్టాలి

- పరీక్షల దృష్ట్యా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలి
- పోలీస్ బందోబస్తుతో ప్రశ్నపత్రాల తరలింపు
- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహబూబాబాద్, మార్చి 29 (మనం ప్రతినిధి):** 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, విద్యాశాఖ సంచాలకులు శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందిస్తూ ఏప్రిల్ 3 నుంచి13 వ తేదీ వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులు హాల్ టికెట్ లను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ నిషేధించడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అధికారులు ఆత్మస్థైర్యం కల్పించాలన్నారు. గతంలో ఉన్న 11 పరీక్షలను ప్రస్తుతం 6 పరీక్షలకు కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ ...జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ విషయంలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్లు 9849761012 కు గాని 7995087625 కాల్ చేయాలని ప్రచారం చేపట్టామన్నారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించా మన్నారు.పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ తప్పనిసరిగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.తెలుగు హిందీ మ్యాథ్స్ సోషల్ సబ్జెక్టులకు 30 నిమిషముల ముందుగా ఆబ్జెక్టివ్ ఇవ్వబడుతుందని, ఇంగ్లీష్ పేపర్ కు మాత్రం పేపర్ తోనే ఆబ్జెక్ట్ ఇవ్వబడుతుందని, ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పేపర్లకు ఆబ్జెక్టివ్ 15 నిమిషాల ముందుగా ఇవ్వబడుతుందని ఇట్టి మార్పులు విద్యార్థులు తెలుసుకునేలా పత్రికల ద్వారా తెలియజేశామన్నారు .పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఉమా గౌరీ , ఏ ఎస్ పి చెన్నయ్య , పోస్టల్ పర్యవేక్షకులు రామచందర్, ఆర్డిఓ అధికారి రమేష్ రాథోడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు వరం కళ్యాణలక్ష్మి

**– జడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి**



**పెద్దవంగర, మార్చి 29 (మనం న్యూస్)** : రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం లక్ష 116 వేల రూపాయలను అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి అన్నారు, బుధవారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామంలో స్థానిక తహసిల్దార్ రమేష్ బాబుతో కలిసి చెక్కులను అందించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం మేనమామలాగా కళ్యాణలక్ష్మి ద్వారా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని, ప్రతి ఆడపిల్ల మదిలో మేనమామ కేసీఆర్ను గుర్తుపెట్టుకుంటారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు విజయపాల్ రెడ్డి, మండల నాయకులు జలగం శేఖర్,ఆర్ఐ లష్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి స్కూల్‌లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



**మహబూబాబాద్ టౌన్, మార్చి 29 (మనం న్యూస్)** : మహబూబాబాద్ జిల్లా లోని ఈదులపుసపల్లి రోడ్లో గల మహర్షి విద్యాలయంలో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను, స్కూల్ యాజమాన్యం కు విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సన్మానించారు తమ పిల్లల పట్ల శ్రద్ధ చూపి భవిష్యత్తు తరాలకు దారి చూపించిన ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గూగులోత్ సుచిత్ర,పల్లె శ్రీనివాస్, డాక్టర్ రాజ్ కుమార్,రాణి తదితరులు పాల్గొన్నారు

# వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలి.....

## – కందుల శోభా రాణి.




**గార్ల, మార్చి 29 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో పొదుపు సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న18500 మంది వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని ఐకెపి వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభా రాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారంనాడు ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే హరిప్రియకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం శోభారాణి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు వివోఏ లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని,చాలీచాలని (నెలకు రూ 3900/–)వేతనాలతో కుటుంబ పోషణ భారం అధికమవుతుందని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వివోఏ లను సీసీ, ఏపీఎం లుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ ,భీమా సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన ప్రతి వివో ఏ కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని తదితర డిమాండ్స్ ఆమె చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు మౌనిక, వినోద, సరస్వతి, లక్ష్మి, ఉమా, చంద్రకళ, స్వప్న, శ్రీజ, మాలతి, అరుణ, సరోజ, విజయ, అరుణ, జ్యోతి, మనోహర్, విజయ్ కుమార్, మంగ్యా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి..

## – శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్, మార్చి 29 (మనం ప్రతినిధి):** శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చే ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ శాసన సభ్యుడు బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని గాంధీపార్కు వద్ద నేడు జరుగబోయే శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి ఉత్సవానికి వచ్చే భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ కోరారు.అదేవిధంగా పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ గుప్తా, మాలె నాగేశ్వరరావు, ఓం నారాయణ, గోగుల రాజు, తేళ్ల శ్రీను, నాయిని రంజిత్, బోనగిరి గంగాధర్, మార్నేని రఘు, జంగాల విజయ్, వేంశెట్టి కిషోర్,కత్తుల ఎలెందర్, మంగళంపెల్లి రాజ్ కుమార్, బాలు ఉన్నారు.

# వేసవిలో త్రాగునీరు కొరత రావద్దు

## – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్, మార్చి 29 (మనం ప్రతినిధి):** వేసవిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలలో ప్రజలకు సరిపోను స్వచ్ఛమైన త్రాగునీరు అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సరఫరాను దృష్టిలో ఉంచుకొని ప్రాణాలికబద్ధంగా మున్సిపాలిటీ లలో గృహాలకు సరఫరా చేయాలన్నారు మండు వేసవిలో త్రాగునీటి కొరత రానివ్వరాదని అధికారులను ఆదేశించారు అందుకు ముందస్తు నివేదిక ఇవ్వాలని ప్రాణాలకు రూపొందించుకోవాలన్నారు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు.వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తూ రిజిస్టర్లో నమోదు చేసి ప్రజాప్రతినిధులకు తెలపాలన్నారు.పదివేల లీటర్ల నీళ్లకు 50 గ్రాముల బ్లీచింగ్ పౌడర్ కలిపి క్లోరినేషన్ చేసుకోవాలని మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా ముందుగానే సరిచేసుకోవాలని నీటి చౌర్యాన్ని అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు. అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలు చేసే ఫిర్యాదుకు మిషన్ భగీరథ అధికారులు మున్సిపాలిటీల అధికారులు సమిష్టిగా పర్యవేక్షించి నీటిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు .ఎట్టి పరిస్థితుల్లోనూ మంచి నీటిని వృధా చేయకుండా ప్రజలకు అవగాహన పరచాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ డి ఈ ఉపేందర్ ఏఈలు మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి బోధన పద్ధతుల మేళా



**మహబూబాబాద్ టౌన్, మార్చి 29(మనం న్యూస్ ) :** మహబూబాబాద్ జిల్లాలోని గుముడుర్ బాలికల ప్రాథమిక పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా బోధన పద్ధతులకు సంబందించిన కార్యక్రమం బుధవారం జరిగింది. విద్యార్థులకు సులభంగ బోధించే పద్ధతులు మీద గ్రామ స్థాయిలో, మండల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన స్కూల్ సిబ్బంది జిల్లా స్థాయి లో పోటీ పడ్డారు. మొత్తం 4 అంశంలపై తెలుగు, ఆంగ్ల, గణిత, సామాన్య శాస్త్రంలో పోటిపడిన ప్రాథమిక పాఠశాల సిబ్బందిలో తెలుగు మరిపెడ మొదటి స్థానం సంపాదించగా మహబూబాబాద్ రెండవ స్థానం సంపాదించింది ఇంగ్లీషులో నరసింహులు పేట మొదటి స్థానం సంపాదించగా మహబూబాబాద్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది గణితంలో నర్సింహులపేట మొదటి స్థానాన్ని సంపాదించగా బయ్యారం రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది ఇక ఈవీఎస్ లో కురవి మొదటి స్థానం సంపాదించగా నెల్లికుదురు రెండవ స్థానన్ని కైవసం చేసుకుంది

# ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

## 11 పేపర్లు కాదు 6 మాత్రమే – జిల్లాలో 103 కేంద్రాలు.. 17,316 మంది విద్యార్థులు



**ఖమ్మం, మార్చి 29(మనం బ్యూరో) :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పదో తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల 600 పైగా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. వేసవి కాలంలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ లో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్ లో త్రాగునీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అధికంగా మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహకం, మోటివేషన్ అందించాలని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గతంలో ఉన్న 11 పరీక్షలను ప్రస్తుతం 6 పరీక్షలకు కుదించామని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30 నుంచి 12.30 జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 16,873 మంది 10వ తరగతి విద్యార్థులు, 443 మంది ప్రయివేటు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 103 కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు అప్పగించామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాలతి, ఎస్సి ఏసీపీ ప్రసన్న కుమార్, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, పోస్టల్, విద్యుత్ పాల్గొన్నారు.